స్థాపితము 1925 రిజిస్టర్ నెం ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 121 : : హైదరాబాద్, గురువారము 11 - 5 - 1961 4 పేజీలు 7 నయాపైసలు

FILE COPY
101409

థాయిలాండ్‌లో కమ్యూనిస్టు కుట్ర భగ్నం

బాంకాక్, మే 10

ఆగ్నేయ థాయిలాండ్‌లో విప్లవము తెచ్చి అధికారము హస్తగతము చేసుకోవడానికి "ఒక విదేశీ శక్తి" మద్దతుతో ఉద్దేశింపబడిన కమ్యూనిస్టు కుట్రను థాయి ప్రభుత్వము భగ్నపరచినట్లు థాయి ప్రభుత్వ దేశ వ్యవహారాల మంత్రి జనరల్ ప్రభాస్ చరుస్రయారా ప్రకటించాడు ఆ విదేశీ శక్తి యేదో ఆతడు వెల్లడించలేదు. ఈ ప్రాంతములోని కమ్యూనిస్టులు పోరుగున గల లావోస్ కమ్యూనిస్టులతో సంబంధాలు పెట్టుకొని ఉన్నారనీ కుట్రను గురించి దర్యాప్తు చేసేందుకు ఒక పోలీసు జట్టు పంపబడుతున్నదని ఆతడు తెలిపాడు.

'అంగోలాపీడ' వదిలించుకోడానికి పోర్చుగల్ తీవ్రసంకల్పం

లిస్బన్, మే 10: అంగోలాలోని పోర్చుగీసు సేనలు మాజీ బెల్జియన్ కాంగో సరిహద్దులలో దృఢంగా కేంద్రీకరింపబడుతున్నాయనీ యీ వెలలో వర్షాలు వెలసబట్టగానే విప్లవకారులపై తీవ్ర దండయాత్రలు జరుపబడుతాయనీ పోర్చుగీసు ఉపప్రధాని టోటోనియో పెరీరా నేడు తెలిపాడు. అంగోలా పీడ వదిలించుకోదలిచామనీ అందువల్ల సైనిక, ఆర్థిక, సాంఘిక రంగాలలో అసాధారణ చర్యలు గైకొనబడుతాయనీ పెరీరా అన్నాడు. అంగోలాలోని ఆఫ్రికన్‌లలో అధిక సంఖ్యాకులు పోర్చుగల్ ప్రభుత్వానికి విశ్వాస పాత్రంగా ఉన్నారట.

కేంద్ర పాక్షిక పైఖరికి ఎగువ సీలేరు ప్రాజెక్టు మొదటి ఆహుతి?

వ్యవసాయ క్షేత్రాలలో పనిచేయు వారి వేతనాలు

నివేదికాంశాలను ప్రభుత్వం ఆమోదించిందని విలేఖరులగోష్ఠిలో మంత్రి శ్రీ రంగారెడ్డివెల్లడి

మూడుమండలాలకు వేర్వేరు రేట్లనుసూచిస్తూ నివేదిక

హైదరాబాద్, మే 10

కనీస వేతనాల సలహా సంఘ సూచనల ప్రకారము వ్యవసాయ కూలీలకు తక్కువ రేట్లను, కూలీలను రివైజ్ చేసి స్థిరీకరించు విషయమై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రణాళిక సమాచార మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేడు విలేఖరుల గోష్ఠిలో బహిర్గతపరిచారు.

1948 కనీసవేతన చట్టము రెండవ భాగము షెడ్యూలు ప్రకారము అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగంలో కనీస రేట్లను, కూలీలను నిర్ణయించాల్సి వుండిందనీ, ఐతే యీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దూరాలోచనతో మెల్లగా నిర్ణయాలు చేయదలచుకున్నదని, మాజీ ఆంధ్రప్రభుత్వం కేవలం 14 గ్రామాల్లో మాత్రమే కనీస కూలీలను స్థిరీకరించిందనీ, అవిభక్త హైదరాబాదు ప్రభుత్వం నిజామాబాద్ జిల్లాలో మాత్రం అమలు పరచిందనీ, కనుక ఆంధ్రప్రదేశ్ అత్యధిక భాగంలో యీ రేట్లు కూలీల స్థిరీకరణ జరుగవలసి యుందని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

ఇంతవరకు కనీస రేట్లు, కూలీలు అమలులోనున్న ప్రాంతాలలోవాటిని రివైజ్‌చేసి స్థిరీకరించుటకు, అమలు పరచని మిగతా భాగాలలో తక్కువ రేట్లను నిర్ణయించుటకు ప్రభుత్వము 1959లో ఒకసంఘాన్ని నియమించింది. అప్పటి వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ రాయ్‌పృథ్వీరాజ్ అధ్యక్షులుగా నియుక్తులయ్యారు. అంతవరకే స్థిరీకరింపబడిన రేట్లను రివైజ్ చేయుట అమలులోనున్న రేట్లు ఎంతవరకు రివైజ్ చేయవచ్చునో చూచుట, చట్టమును రాష్ట్ర యితర ప్రాంతాలలో నమలుపరచుట రాష్ట్రములోని వివిధరకాల వ్యవసాయ కూలీలకు యివ్వవలసిన రేట్లును గూర్చి కమిటీ సలహా యివ్వవలసి యుండింది. అందుకై కమిటీ రాష్ట్రమంతటా పర్యటించి ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించింది. దానిప్రకారం వ్యవసాయ కూలీలు, వారికుటుంబాలు నికృష్ట జీవితాలు గడుపుచున్నట్లువుంది. వ్యవసాయ కూలీలకుటుంబీకులు దాదాపు అందరూ కష్టముచేసినా క్రమంగా వారికి వుండటానికి గృహము, తినుటకు రొట్టె, కట్టుటకు గుడ్డ లభించుట లేదని, రోగాలు కూడ వారినే వేధిస్తుంటాయని కమిటీ నివేదికలో పేర్కొన్నది. ఒకవేళ దురదృష్టవాశాత్తు వర్షాలు లేకుంటే సంవత్సరమంతా వారు పనిలేకుండా వుంటారు.

వ్యవసాయ రంగంలో నౌకర్లు కూలీలు అని రెండు రకాలుంటాయి. నౌకర్లకు కూలీలకన్నా తక్కువ చెల్లింపు వుంటుంది.

ప్రస్తుత ధరలప్రకారం ప్రతికుటుంబానికి రు. 3.50 అవసరముంటుందనీ రాష్ట్రములో చాలామట్టుకు భూకమతాలు చిన్నవిగా నున్నందున భూమి వున్నవారే చాలామంది బ్రతుకలేక పోతున్నారని కమిటీ అభిప్రాయం వెలిబుచ్చిందని శ్రీ రంగారెడ్డి తెల్పారు. వ్యవసాయంచేయువారు మిక్కిలి నష్టపడుచున్నారు. కొన్ని సందర్భాలలో మాత్రమే కుటుంబ జీవితానికి సరిపోను పంటలు లభిస్తున్నాయి. కనుకనే వ్యవసాయకూలీల రేట్లను రైతుల ఆర్థికపరిస్థితులను దృష్టిలోనుంచుకొని నిర్ణయించాల్సి వుంది ప్రస్తుతపరిస్థితులలో ఎంతవరకు పెంచ వీలుంటుందో అంత పెంచబడుతుంది. వ్యవసాయదారులు ఆర్థికంగా మెరుగౌతున్న కొద్దిరేట్లను రానురాను పెంచవచ్చునని కమిటీ తెలియజేసినట్లు ఆయన చెప్పారు. అన్నివిషయాలను పరిశీలించి రాష్ట్రములోని ప్రస్తుత రేట్లు సరాసరిని కూలీలను నిర్ణయించాలని కమిటీ సూచించింది ప్రస్తుతం జాతీయాదాయం సరాసరి రు 284.39 వుంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడ అంతే.

(నాలుగవ పేజి చూడుడు)

బొగ్గు గనులకు రవీంద్రుడు, మోతీలాల్ పేర్లు

హైదరాబాదు, మే 10

సింగరేణి బొగ్గుగనుల ప్రాంతములో రామకృష్ణాపురం ప్రదేశమందు నేడు ప్రారంభింపబడిన రెండు కొత్త బొగ్గుగనులకు శతజయంత్యుత్సవాలను పురస్కరించుకొని రవీంద్రుని పేరు, మోతీలాల్ పేరు పెట్టబడ్డాయి ఈరవీంద్రగని, మోతీలాల్ గనులకు సింగరేణి కాలరీస్ మేనేజింగ్ డైరెక్టర్ మేజర్ శ్రీ ఎస్. కె. గురుస్వామి ప్రారంభోత్సవం జరిపారు. జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. కె. నర్గుండ్కర్ కూడా ప్రసంగించారు

ప్రస్తుతము ఏటా 2.6 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతున్న సింగరేణి కాలరీల్లో మూడో ప్రణాళికాంతానికి అదనముగా మూడుమిలియన్ టన్నులబొగ్గుఉత్పత్తిసాధించేట్లు గనుల విస్తరణ కార్యక్రమము ఉద్దేశించబడింది.

రాష్ట్ర జాతీయ పొదుపు ఉద్యమ సలహా సంఘం ఉపాధ్యక్ష పదవికి శ్రీమతి బి లలితమ్మ సమర్పించిన రాజీనామా ఆమోదించినందువల్ల యేర్పడిన ఖాళీలో శ్రీమతి ఎ. శ్యామలాదేవిని ప్రభుత్వము నియమించింది.

ఒరిస్సా బయటపెడుతున్న అభ్యంతరంపట్ల వ్యాఖ్య

గుల్హాతి కమిషన్ నియామకాన్ని నిరసిస్తూ మరికొన్ని ప్రకటనలు

హైదరాబాద్, మే 10

కృష్ణా-గోదావరీ నదీజలాల అంచనాకై ఈనాడు గుల్హాతీ కమిషన్‌ను నియమించడంద్వారా కేంద్రంచూపిన వైఖరికి మొదటి ఆహుతిగా ఎగువసీలేరు విద్యుచ్ఛక్తిప్రాజెక్టు రద్దుకావడం జరిగినా ఆశ్చర్య పోనక్కరలేదని నేడు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య పేర్కొన్నారు.

ఎగువ సీలేరు ప్రాజెక్టుకు ఇప్పుడు ఒరిస్సా ప్రభుత్వము అభ్యంతరము తెలుపుతున్నది. ఈ ధోరణి పై వ్యాఖ్యానిస్తూ శ్రీ గోపాలకృష్ణయ్య ఇందుకు కేంద్ర వైఖరివల్ల లభించిన ప్రోత్సాహమే కారణమన్నారు ఎగువ సీలేరు ప్రాజెక్టుతో మొదట్లో ఒరిస్సా ప్రభుత్వానికి అసలు సంబంధమే లేదు.

ఇది ఆంధ్రులకు పరీక్షా సమయమని లొంగుబాటో లేదా విజయమో తేల్చుకోవలసిన సమయమనీ శ్రీ గోపాలకృష్ణయ్య హెచ్చరించారు.

శ్రీ సుందరయ్య ప్రకటన

రాష్ట్ర శాసన సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య గుల్హాతి కమిషన్ పనిని నిలుపుదల చేయాల్సిందిగా ప్రధాని నెహ్రూను అభ్యర్థిస్తూ ప్రకటన చేశారు. గోదావరీ కృష్ణా జలాల్ని పునః అంచనా వేయడానికి పూనుకోడమువల్ల ఆంధ్ర ప్రయోజనాలు ప్రమాదకర స్థితిలో పడ్డాయని ఆయన అన్నారు. పరిశ్రమల విషయములో చూపుతున్న పక్షపాత వైఖరియే సహజ సంపత్తుల విషయములో కూడా కేంద్రం ఆంధ్ర ప్రదేశ్ పట్ల చూపుతున్నదని శ్రీ సుందరయ్య పేర్కొన్నారు. గుల్హాతీ కమిషను నివేదిక మీదనే పోరాడుతాం. శ్రీశైలం ప్రాజెక్టులాగానే ఉన్నాయన్న ప్రకటన ఆంధ్రప్రజకు పిడుగుపాటుగా ఉందని ఆయన అన్నారు.

ప్రస్తుతం తూర్పుగోదావరి ఖమ్మం జిల్లాల ఏజన్సీ ప్రాంతాలలో వర్యటిస్తున్న శ్రీ సుందరయ్య కూనవరం నుండి ఈ ప్రకటన చేశారు.

శ్రీ జె.వి. ప్రకటన

మాజీ పి డబ్ల్యు.డి. మంత్రి శ్రీ జె.వి. నరసింగరావు ఒక ప్రకటన చేస్తూ నేరుగానో పరోక్షంగానో 1951 ఒప్పందాన్ని రద్దుపరచడానికి వేసిన యెత్తుగడయే గుల్హాతీకమిషను నియామకమని వ్యాఖ్యానించారు. పోచంపాడు ప్రాజెక్టును కేవలం ఒక కొత్త పథకంగా పరిగణించడం కూడదని అన్నారు. కేంద్రం తన నిర్ణయాన్ని పునరాలోచించు కోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నగరానికి ఉపరాష్ట్రపతి ఆగమనం

హైదరాబాద్, మే 10

ఉపరాష్ట్రపతి డాక్టర్ ఎస్.రాధాకృష్ణన్ ఈ ఉదయం 11-30 గంటలకు భారతవైమానికదళ ప్రత్యేక విమానంలో హైదరాబాదు నగరానికి వచ్చారు. ఆయన నగరంలో రెండు రోజులుంటారు. ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్, ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు, చిన్నతరహా పరిశ్రమలమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, పోలీసు ఇనస్పెక్టరు జనరల్ శ్రీ నంబియార్, పోలీసు కమిషనరు శ్రీ పట్టూరు బేగంపేట విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతికి స్వాగతమిచ్చారు.

మే 11 వ తేదీ సాయంత్రం 5-30 గంటలకు రవీంద్రభారతి థియేటరుకు ఉపరాష్ట్రపతి ప్రారంభోత్సవంచేస్తారు. ఆయన రాజభవనంలో విడిది చేస్తున్నారు. మే 12 వ తేదీ ఉదయం 7-30 గంటలకు భారతవైమానికదళ ప్రత్యేక విమానంలో మద్రాసుకు వెడతారు.

సహారాఎడారిలో విమాన ప్రమాదమందు 69 మంది మృతి

ప్యారిస్, మే 10

నిన్నరాత్రి నుండి కనిపించకుండా ఉన్న ఏర్ ఫ్రాన్స్ సూపర్ కాన్‌స్టలేషన్ విమానం ఒకటి సహారా ఎడారిలో కూలిపోయినట్లు నేడు కనుగొనబడింది. విమానంలో ఉన్న 69 మంది చనిపోయినట్లే ప్రకటించబడింది.

పశ్చిమబెర్లిన్ సమస్య

అట్లో, మే 10

పశ్చిమబెర్లిన్ సమస్యపై రష్యా ఏమైనా క్రొత్త పేచీలేవదీసేపక్షంలో ఎట్టివిధానాన్ని అవలంబించాలో పశ్చిమరాజ్యాలు నాటో కూటమి మంత్రిమండలి సమావేశంలో ఒక నిర్ణయానికి వచ్చాయి.

బెర్లిన్, నిరాయుధీకరణ సమస్యలు:

నాటో పూర్వపైఖరి స్థిరీకరణ

కమ్యూనిస్టు ప్రాబల్య విస్తరణను ఎదుర్కోడానికి దృఢ నిశ్చయం

అట్లో, మే 10

పశ్చిమ బెర్లిన్ నగరపు స్వాతంత్ర్య స్థాయిని, అక్కడి పౌరుల స్వాతంత్ర్యాన్ని ఇప్పటివలెనే కొనసాగించడానికే ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల సమాఖ్య మంత్రుల సమావేశంలో నిశ్చయింపబడినట్లు నేడు ప్రకటింపబడింది. సమర్థమైన అంతర్జాతీయ కంట్రోల్ క్రింద దళబలాలతో నిరాయుధీకరణమనేది యిప్పటికీ నాటో లక్ష్యంగా పేర్కొనబడింది.

నాటో రాజ్యాల (15 రాజ్యాల) విదేశాంగ మంత్రుల మూడుదినాల సమావేశం నేడు ముగిసింది.

అన్ని రాజకీయ సమస్యలపైన సమానమైన న్యాయపరిష్కారమును పొందడానికి నాటో రాజ్యాలు సంసిద్ధంగా ఉన్నప్పటికీ రష్యా తగు సుముఖతను చూపడంలేదని నాటో సమావేశ ప్రకటనలో పేర్కొనబడినది

విలేఖరులగోష్ఠిలో ప్రసంగిస్తూ నాటో ప్రధాన కార్యదర్శి డాక్టర్ స్టిక్కర్ అట్లాంటి సంధిసమాఖ్య రాజ్యాలను స్వేచ్ఛా ప్రపంచాన్ని సుదృఢ పరిచేందుకు తన శక్తి సామర్థ్యాల నన్నింటిని వినియోగ పరచాలని నాటో సమావేశం నిశ్చయించిందని తెలిపాడు.

బెర్లిన్ సమస్యతో సహా జర్మనీ సమస్యలాంతి యుతంగా న్యాయపూర్వకంగా పరిష్కారం కావాలంటే స్వయంనిర్ణయాధికార ప్రాతిపదికయే గత్యంతరమని నాటో మంత్రులు పునరుద్ఘాటించినట్లు నాటో ప్రకటనలో స్పష్టంచేయబడింది. మాటిమాటికి రష్యా తాను తూర్పు జర్మనీతో వేరే ఒప్పందం చేసుకుంటానని కావించే బెదిరింపులను పేర్కొంటూ 1958 డిసెంబరు 18నాటి ప్రకటనను నాటో వక్కాణించింది. (బెర్లిన్ పై మిత్రదేశాలతో ఒప్పందాన్ని త్రోసిరాజనడంవల్ల ఇతర పక్షాలహక్కులు తొలగిపోవు. రష్యాధర్మనిర్వహణభారమూ తొలగిపోదు అని అప్పటి ప్రకటనలో ఉంది.

నిరాయుధీకరణ సమస్యను పేర్కొని నాటో సమావేశపు ప్రకటనలో పరస్పరంగీకృత విధానము కోసము రష్యాను అమెరికా కోరడం వల్ల జూలై ఆఖరుకు నిరాయుధీకరణ చర్చలు తిరిగి ప్రారంభము కావచ్చునని సూచించబడింది. జెనీవాలో అణ్వస్త్ర నిషేధ ఒప్పందపు చర్చల సందర్భముగా రష్యా వైముఖ్యంవల్ల కొత్త సమస్యలుత్పన్నమైనట్లు పేర్కొనబడింది. నిరాయుధీకరణకు ఒకే ఒప్పందానికి రావడము ప్రథమ కర్తవ్యగా రష్యా గుర్తించగలదని ఆశింపబడింది కూడా.

బడుగు ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి సాయం చేయడానికి నాటోరాజ్యాలు సంతోషముగా ముందుకు రాగలవని పేర్కొన్నారు.

కమ్యూనిస్టులు తమ రంగాన్ని విస్తృతపరచి తమ ఆధిపత్యాన్ని వ్యాపింపజేసుకోవాలని అనుసరిస్తున్న విధానాలను కల్లోలాలను వినియోగించుకొని లాభపడే తీరును ఎదిరించడానికి నాటో నిర్ణయించుకున్నది.

మే 10 న బేగంపేట విమానాశ్రయము వద్ద ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌కు గవర్నర్ శ్రీ సచార్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య స్వాగతమిచ్చిన దృశ్యము.

లావోస్‌లో యుద్ధ విరమణ అమలు

కమిషన్ అధ్యక్షునితో జనరల్ ఫౌమీనోసవాన్ సమాలోచనలు

వియన్‌టైన్, మే 10

లావోస్‌లో ఉభయపక్షాలూ యుద్ధవిరమణను నేడు అక్షరాలా అమలు జరిపాయి. ఎక్కడో అక్కడక్కడ కొద్దిపాటిసంఘటనలు జరిగినా వాటి ప్రాధాన్యం అంచనా వేయడం కష్టమేనని తెలుస్తున్నది.

ఈవేళ లావోస్ అంతర్జాతీయకమిషన్ అధ్యక్షుడు శ్రీ సమరసేన్‌తో దక్షిణపక్ష నాయకుడు జనరల్ ఫౌమీనోసవాన్ మొదటిసారి చర్చలు జరిపాడు. జియాంగ్ ఖువాంగ్ సంగములో బాన్‌పడాంగ్ వద్ద పాథెట్ లావోసేనలు యుద్ధ విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్నట్లు అతడు శ్రీ సేన్‌కు ఫిర్యాదుచేశాడు.

యుద్ధవిరమణ అమలు జరుగుతున్నదీ లేనిదీ పరిశీలించేందుకు కమిషన్‌కు చెందిన 22 మంది సభ్యులు ఈవేళ వియంటైన్‌కు ఉత్తరాన 90 కిలోమీటర్ల దూరంలోఉన్న వాంగ్‌లియాంగ్ రంగంలోని తటస్థప్రాంతం బాన్‌హిం హోప్‌కు వెళ్ళారు.

ఈలోగా ఉభయపక్షాల సమాలోచనలకు అవకాశం లభించలేదు సైనిక రాజకీయ సమాలోచనలు జరుపడానికి పాథెట్‌లావో వర్గం అభ్యర్థించిన తదుపరి జనరల్ సింగ్ రత్తన సామే నాయకత్వానగల ప్రతినిధివర్గం వియన్‌టైన్ ప్రభుత్వం ఆదేశాలకై ఎదురుచూస్తున్నది.

లావోస్ కమిషన్ జియాంగ్ ఖువాంగ్ ప్రయాణం

లావోస్ కమిషన్ నాయకులు యీవేళ వియంటైన్ నుండి పాథెట్ లావో. కేంద్రం జియాంగ్ ఖువాంగ్‌కు బయలుదేరి వెళ్ళారు. వారు శ్రీ సమరసేన్ (ఇండియా), లియోన్ మెరాండ్ (కెనడా), అల్బర్టు మోర్స్కి (పోలెండు), వారక్కడ ఎన్నాళ్ళుంటారో తెలియదు.

లావోస్ మంత్రివర్గం నేటిరాత్రి రాజు సావంగ్ వతానా అధ్యక్షతన 8 గంటలు సమావేశమైంది. జెనీవా సమావేశానికి పంపే ప్రతినిధివర్గాన్ని గురించి చర్చించినట్లు తెలుస్తున్నది. అయితే ప్రకటన రేపు వెల్వడుతుందట.

లావోస్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ సేన్ పాథెట్‌లావో నాయకునితో కలువగలడని తెలిసింది.

పొగాకు రైతులకు సాలీనా రు. 50 కోట్లు ఆదాయం

పొగాకు ఉత్పత్తి చేసే దేశాలలో భారతదేశానిది తృతీయస్థానం

న్యూఢిల్లీ, మే 10

భారతదేశంలో ఉత్పత్తిఅవుతున్న పొగాకులో సూటికి 80 వంతులు బీడీలు, చుట్టలు, సిగరెట్లు, చెరూట్లు, హుక్కాలకు, నమిలేపొగాకు,ముక్కుపొడి తయారిలో దేశంలోనే వినియోగ మవుతున్నది.

దేశంలో సిగరెట్లఉత్పత్తి శరవేగముతో అభివృద్ధి చెందుతున్నది 1959-60లో 32 వేల మిలియన్‌లు సిగరెట్లు దేశంలో ఉత్పత్తికాగా, 1952-53లో 18 వేల మిలియన్‌ల సిగరెట్లు మాత్రం ఉత్పత్తి అయినాయి.

పొగాకు ఉత్పత్తిరీత్యా రైతులకు సాలీనా రు. 50 కోట్లు ఆదాయము వస్తున్నది. ఎగుమతుల వలన విదేశ మారకద్రవ్యం రూపంలో 50 కోట్ల రూపాయలు, ఎక్సయిజు పన్నులు, వ్యవసాయ సెస్సు, కస్టమ్సు సుంకాల వలన మరో రు. 50 కోట్లు భారత ప్రభుత్వానికి సాలీనా వస్తున్నది.

ముడిపొగాకు ప్రపంచ మార్కెటుకు సరఫరాచేసే దేశాలలో భారతదేశానిది పంచమ స్థానం. భారతదేశ పొగాకు సాలీనా 60 దేశాలకు ఎగుమతి అవుతున్నది. 1959-60లో రు. 14 కోట్లు విలువచేసే 88 మిలియన్ పౌనుల పొగాకు విదేశాలకు ఎగుమతి అయింది దేశంలో సుమారు 9 లక్షల ఎకరాలలో 700 మిలియను పౌనుల పొగాకు ఉత్పత్తి అవుతోంది. ప్రపంచంలో పొగాకు యెక్కువగా వండించే దేశాలలో భారతదేశానిది తృతీయస్థానం. ప్రథమస్థానం అమెరికాది. రెండవస్థానం చైనాది. కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ తాలూకు మార్కెటింగ్, ఇనస్పెక్షను డైరెక్టర్ కార్యాలయం "భారతదేశంలో పొగాకు మార్కెటింగ్" అన్న విషయాలపై ప్రచురించిన నివేదికలో పై వివరాలు ఇవ్వబడినాయి.

బండారునాయకే హంతకునికిమరణశిక్ష

కొలంబో, మే 10

సిలోన్ ప్రధానమంత్రిణి శ్రీమతి బండారు నాయకే భర్త సాలమన్ బండారునాయకేను 1959 సెప్టెంబరు 26 న ప్రధానిగా ఉన్నప్పుడు హత్యచేసిన నేరానికిగాను బుద్ధరక్షిత థెరో అను ఒక బౌద్ధ భిక్షువుకు మరణశిక్ష విధించారు.

బండారు నాయకే హత్యకు కుట్ర జరిగి అందులో ముగ్గురు పాల్గొన్నట్లు తీర్పులో పేర్కొనబడింది. కాగా మొత్తం 5 గురు ముద్దాయిల్లో ముగ్గురు నేరస్తులుగా నిర్ణయింపబడినారు. నేరస్తులు వీరు: రివరెండ్ బుద్ధరక్షిత థెరో (కేలనియా దేవాలయ ప్రధానాధికారి), హేమచంద్ర జయవర్ధనే దేశీయ ఔషధ బోర్డు మాజీ అధ్యక్షుడు), రివరెండ్ సోమ రామాథెరో.

ఇన్‌స్పెక్టర్ న్యూటన్ పెరీరా నిర్దోషిగా పేర్కొనబడ్డాడు. తీర్పు నిచ్చిన 7 గురు న్యాయమూర్తుల మండలిలో పెరీరా నిర్దోషిగా 5 గురు అభిప్రాయమిచ్చారు. మోటార్ రిపేరింగ్ మెకానిక్ అనూరాడి సిల్వా నిర్దోషిగా ఏకగ్రీవంగా ప్రకటింపబడ్డాడు.

న్యాయమూర్తి కేసు మొత్తాన్ని 18 గంటలసేపు వివరించారు. ఆ పిమ్మట 7 గురుగల జ్యూరీ 8 గంటల సేపు సమాలోచనలుజరిపిఅభిప్రాయం ప్రకటించింది.

బస్తర్ మాజీ పాలకుని ఢిల్లీ ప్రయాణం

జబల్పూర్, మే 10

తాను నిర్బంధం నుండి విడుదల అయినప్పటి నుండి జబల్పూరులోనే ఉంటూ వచ్చిన బస్తర్ మాజీపాలకుడు శ్రీ ప్రవీణచంద్ర భంజదేవ్ నిన్న న్యూఢిల్లీకి వెళ్ళారు ఆయన ప్రధాని నెహ్రూను కలుస్తారని తెలుస్తున్నది. తన స్వస్థలం జగదల్పూరుకు ఆయన ఇప్పట్లో తిరిగిరాదని కూడా తెలుస్తున్నది.

విశాఖపట్నంలో ఫెర్టిలైజర్ కర్మాగారం

మరో మూడేళ్లలో ఉత్పత్తి ప్రారంభం: ప్యారీ కంపెనీకి లైసెన్సు మంజూరు

హైదరాబాద్, మే 10

విశాఖపట్నంలో ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ ఒకటి త్వరలో ఏర్పాటు కానున్నది అంతర్జాతీయ ఖనిజ రసాయనిక కార్పొరేషన్‌తో కలిసి ఈ ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ ఏర్పాటునకు మెసర్సు ప్యారీ కంపెనీకి కేంద్రము లైసెన్సునిచ్చింది.

ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభించడానికి మూడేళ్ళు పడుతుంది.

అంతర్జాతీయ కార్పొరేషన్ అధ్యక్షుడు టి. ఎం. వారే కార్పొరేషన్ అధికారులు జార్జిమోయెర్స్, సి ఎస్. డెనిసన్, హెరాల్డ్‌గిబ్సులు నేడు విశాఖపట్నం నుండి హైదరాబాద్ వచ్చారు. వారికి ప్యారీకంపెనీ ఉపాధ్యక్షుడు జాన్ కె. జాన్ నేడు రిట్జ్ హోటల్‌లో విందుచేశారు.

ఈ సందర్భంగా కేంద్రవర్క్సు మంత్రి డా॥ బి. గోపాలరెడ్డి (నేడే నగరానికి వచ్చారు) రాష్ట్రవ్యవసాయ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు, చీఫ్ సెక్రటరీ శ్రీ ఎం. పి. పాయ్ హాజరైనారు.

ప్రత్యేకించి వివాహములకు శుభ కార్యములకు
బనారస్,తారుబన,జంగుల,టస్సు చీరెలు
రూ॥ 100 మొదలు,500 వరకు
తగిన బ్లౌజులు రూ॥ 10 నుంచి 60 వరకు
అన్నిరకముల,పట్టు,శిల్కు,నూలు,చీరెలు లభించును
యెల్లప్పుడు రాగలరనిప్రార్థన
నీలకంఠం నర్సింములు
సిల్కు చీరెల బట్టల దుకాణం

నీ నయ్యస్సు
37 సంవత్సరములకు పచ్చినదా?
మీరు ఎప్పటివలె దగ్గర పండి చిన్న అక్షరములను చదువగలరా? మీరు రాత్రిళ్ళు చదువు సందర్భమున రెండు మూడు నెలల్లో కొరకు వంకులు అగుపడకుండ కాగలవా లేక వత్తిచునపుడు తల నొప్పి లేక శిరోభారము అనిపించునా? పని చేయుటలో శ్రమ అనిపించునా? నూనెలో చారము ఎక్కించ జాలుదురా? బియ్యము ఇతర ధాన్యములలోని రాళ్ళను ఏరుటలో కష్టమనిపించునా?
ఒక వేళ ఇట్లయిన
ఇదే తగు సమయము. మీరు మీ కండ్ల పరీక్ష చేయించుకొని మీ కనువగు కంటిజోడు చేయించుకొనుడు. మీ కంటి అద్దములు ఎన్నిక చేయుటలో అనుభవముగల కంటి పరీక్షా నిపుణుడు కావలెను. కావున నేడే రాష్ట్రపు ప్రఖ్యాత నేత్ర పరీక్షా కుశలురు
డాక్టర్ లుఖ్మాన్
గారితో ఈ క్రింది అడ్రసుపై సంప్రదించండి:
(మేనేజర్ పోరూం మరియు కాంటాక్ట్ లెన్సెస్)
"జనతా ఆప్టిషియన్"
నిజాంపాహిరోడ్, హైదరాబాద్.
ఫోన్: 5141
స్త్రీలకు పర్దా ఏర్పాటు కలదు.
కంటిజోడు కొనుటకు వచ్చు వారికే ఫీజు తీసుకొనబడదు.

ఇండియన్ మెడిసిన్ కేంద్ర సంఘ ద్వితీయ సమావేశం

జూన్ 2 నుండి 4 వరకు హైదరాబాద్‌లో జరుపవ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 10

ఇండియన్ మెడిసిన్ కేంద్రీ సంఘ ద్వితీయ సమావేశము జూన్ 2 నుండి 4 వరకు హైదరాబాద్‌లో జరుగుతుంది. ఉత్తరప్రదేశ్ ఆరోగ్య, వైద్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ కవిరాజ్ ఎం.ఎల్. ద్వివేది సమావేశమునకధ్యక్షత వహిస్తారు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీమన్‌సేన్ సచార్ దీనివారంభిస్తారని ఆశించబడుచున్నది.

దేశములోని ఆయుర్వేద, యూనాని కళాశాలల పాఠ్యప్రణాళిక ముసాయిదా యీసమావేశములో రూపొందింపబడును ఇండియన్ మెడిసిన్ ప్రాక్టీషనర్ల హక్కులు, స్థాయి, రక్షణలు అను నంశాలపై కూడా చర్చించి నిర్ణయాలు చేయబడునని, సమావేశం కేంద్రారోగ్య మంత్రిత్వ శాఖకు, ప్రణాళికా సంఘానికి భారత ప్రభుత్వానికి యీవిషయాలలోసూచనలు కూడా చేయగలదని తెలియుచున్నది.

వివిధ రాజ్యాలమధ్య ఆర్థిక అసమానత్వ సాధన

పాశ్చాత్యరాజ్యాలు సాధించాలని నార్వేప్రధాని మాచన

ఆస్లో, మే 10

వలసతత్వాన్ని నిర్మూలించివేయగలవని పాశ్చాత్యరాజ్యాలు అభివృద్ధిలోపదేశాలకు నచ్చచెప్పాలని నార్వేజియన్ ప్రధాని ఈవార్ గర్హార్డ్‌సన్ చెప్పారు.

నాటో ఒప్పందం మంత్రిమండలి సమావేశానికి హాజరయిన విదేశాంగ తదితర మంత్రులకు ఇచ్చినవిందులో మాట్లాడుతూ ధనిక బీదదేశాల సమానస్థాయికి తేవడంవల్ల కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టవచ్చునన్నారు వీరు. ప్రధాన అంశాలపై నాటో రాజ్యాలు విభిన్న అభిప్రాయాల కల్గి ఉన్నాయని యేకాభిప్రాయం ఉండటం లేదని అన్నారు.

అధికారభాషగా తెలుగు

ప్రవేశపెట్టు కార్యక్రమం చురుకుగా సాగుచున్న వైనం

హైదరాబాద్, మే 10

ప్రభుత్వ నిర్ణయప్రకారం అధికారభాషగా తెలుగును ప్రవేశపెట్టు కార్యక్రమం చురుకుగా సాగుచున్నది తెలుగుభాషను ప్రవేశపెట్టు విషయంలో నియమింపబడిన ప్రత్యేకాధికారి పదవి రద్దుచేయబడి ఆపని సాధారణ పరిపాలనశాఖకు అప్పగించబడింది. తెలుగు టైపురైటర్లకు ఒక కీబోర్డును తయారుచేయాలని ఉత్పత్తిదారులకు ప్రభుత్వం సూచించిందని, తర్వాత వారినుండి టైప్‌రైటర్ల సరఫరాకై టెండర్లు కోరబడునని ఒక అధికార ప్రతినిధి విలేఖరులకు చెప్పారు.

ఖరీదు రు. 0-12-0
రా. 1-1[illegible] కి. నం. 4-4[illegible]
తె. శ. 1-10 ము:
(శ్రీవాహనామ సంవత్సరము: 21-2-1888)
11-5-1961 గురువారము

"సత్యము బ్రహ్మము దివియును, సత్యము ప్రజలను సృజించు సత్యము లోక స్థిత్యాధానము, జేయును సత్యాబ్ధి బృహతంబునేత సంపి హితమగున్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్. నెం. 35280
11 మే 1961
గురువారము

గురుదేవుడు రవీంద్రుడు

భారతదేశ చరిత్రలో గతశతాబ్దము ముఖ్యాతి ముఖ్యమైనది; భారత స్వాతంత్ర్యోద్యమమునకు అంకురార్పణ జరిగిన యీ శతాబ్దముననే నవ భారత నిర్మాతలైన మహానాయకులు జన్మించినారు. భారతీయ సాంస్కృతిక పునరుజ్జీవనానికి యీ శతాబ్దముననే గట్టి పునాదులు నిర్మించబడినవి. జాతీయ పునర్వికాసానికి కారణ భూతమైన అన్ని రంగాలలోను 19 వ శతాబ్దమున నూతన చైతన్యము, నవజీవనము గోచరించి వర్ధిల్లినది. ఈ శతాబ్దమున ఉదయించిన మహానుభావులలో సర్వవిధాల అగ్రగణ్యులు గాంధీ - రవీంద్రులు. భారత జాతీయతకు, భారత ప్రజల మనోరథాలకు, భారతీయ సంస్కృతియందలి ఉదాత్తతకు ఉత్తమచిహ్నములు గాంధీ - రవీంద్రులని నిస్సందేహముగా చెప్పవచ్చును. ఈ ఉభయులలో పోలికలతోపాటు వ్యత్యాసాలు ఉన్నప్పటికీనీ, కించెము జాగ్రత్తగా పరిశీలించినచో, యీ ఉభయుల వ్యక్తిత్వాలలోని సామరస్యము చక్కగా వెల్లడి కాగలదు. సత్య సౌందర్యముల సమ్మేళనము యీ ఉభయుల వ్యక్తిత్వాల సమన్వయమునందు గోచరించు చుండును. ఈ ఉభయుల చేత ప్రభావితుడైన మరొక నవ భారత నిర్మాత, ప్రపంచ మహానాయకుడు శ్రీ జవహర్‌లాల్, యీ నాడు జగత్కల్యాణమునకు ప్రాతినిధ్యము వహించుచు మూర్తీభవించిన శాంతిగా ప్రకాశించుట గూడ యీ సందర్భమున గమనించదగిన విశేషము.

ఇప్పటికి నూరు సంవత్సరముల క్రింద అనగా 1861 సంవత్సరము మేనెల ఆరవ తేదినాడు కలకత్తాలో రవీంద్రుడు జన్మించినాడు. సరిగా ఆనాడు భారత మహాపురుషులలో మరొకరైన స్వర్గీయ మోతీలాల్ నెహ్రూ గారుకూడ జన్మించి యుండిరి. ఈనాడు రవీంద్రుని నూరవ జన్మదినోత్సవము భారతదేశము నందేగాకసమస్తప్రపంచమునందు వైభవోపేతముగా జరుపబడుచున్నది. ప్రపంచ విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థతో పాటు, ఆసియా, ఐరోపా ఖండాలలోని దేశాలన్నియును యీ వారము రవీంద్రునికి జోహారర్పించుచున్నవి. ప్రపంచ చరిత్రలో యీ విధమైన గౌరవాదరణలు పొందిన మహాపురుషుడు మరొకరు లేరని చెప్పినచో అతిశయోక్తి కాజాలదు

ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరములో యీనాడు రవీంద్ర శతజయంత్యుత్సవాలు ప్రారంభమగుచున్నవి; రవీంద్ర నామాంకితమైన కళామందిరానికి యీ నాడు ప్రారంభోత్సవము జరుగుచున్నది. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి రాధాకృష్ణ పండితుడు అధ్వర్యము వహించుట సర్వవిధాల సమంజసముగా నున్నది. ఈనాడు ప్రారంభమగుచున్న యీ ఉత్సవాలు యీ సంవత్సర మంతయును జరుగగలవు. ఈ ఉత్సవాల కార్యక్రమము సమగముగా పత్రికలలో ప్రకటితమైనది. రాజధాని నగరమునందేగాక జిల్లాలలోగూడ రవీంద్ర శతజయంత్యుత్సవాలను జరుపుటకు సముచితమైన యేర్పాటులుజరిగినవి. ఇది అత్యంత ముదావహమైన విషయము. ఆ సేతు హిమాచలము రవీంద్రుని సంస్మరించుచున్న 1961 సంవత్సరమును రవీంద్ర సంవత్సరమని పేర్కొనుట సర్వవిధాల సముచితముగా నుండగలదు.

రవీంద్రుని ప్రతిభాసంపద బహుముఖమైనది. సాహిత్య రంగములో ఆయన త్రొక్కని త్రోవలేదు. నవల, కథానిక, గేయము, కావ్యము, వ్యాసము, నాటకము, బాలసాహిత్యము మొదలైన సారస్వత ప్రక్రియలన్నింటియందు రవీంద్రుడు సిద్ధహస్తుడు; పట్టినదెల్లను బంగారము గావించిన మహాప్రతిభావంతుడు రవీంద్రుడు. వ్యాస వాల్మీకుల శ్రేణికిచెందిన సాహితీ సార్వభౌముడు రవీంద్రుడు. రవీంద్రుడు ఆరాధించని లలిత కళ లేదని చెప్పినచో సత్యమునకు తలవంపులు కలుగజాలవు. రవీంద్రుడు గాయకుడు, చిత్రకారుడు; నటకుడు. లలితకళలకు శాంతినికేతనమును ఆటపట్టుగావించి, ప్రపంచము నంతయును తనవైపు ఆకర్షించిన కళోపాసకుడు రవీంద్రుడు. రవీంద్రుని బహుముఖమైన యీ వ్యక్తిత్వమును కొద్దియో గొప్పయో ప్రతిబింబించునట్లుగా రవీంద్ర శతజయంత్యుత్సవ కార్యక్రమాలు రూపొందించడుట అభినందించ దగిన విషయము. ఈకార్యక్రమాలలో చిత్రలేఖనము, సంగీతము, నాటకము, సాహిత్యములకు సముచిత ప్రాధాన్యము లభించుట గమనించదగిన విశేషము. ఈ విధముగా రూపొందించబడి, ఈనాడు ప్రారంభ మగుచున్న రవీంద్ర శతజయంత్యుత్సవాలు రాష్ట్ర మంతటను యీసంవత్సరాంతమువరకు జయప్రదముగా జరుగగలవని ఆశించుచున్నాము.

యు.పి. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి

లెజిస్లేచర్ పార్టీనుండి పదిహేనుగురి ఎన్నిక

విషయమై పేచి

లక్నో, మే 10

యు. పి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి రాష్ట్ర లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీనుండి పదిహేనుమందిని ఎన్నుకొనేదుకు జరిగినసమావేశ ఫలితాన్ని గూర్చి భిన్నమైనవార్తలు అందాయి.

లెజిస్లేచర్ పార్టీ కార్యదర్శి నెహాల్ కిశోర్ ఈనాడు పదిహేను మంది సభ్యుల ఎంపికచేసేందుకు ముఖ్యమంత్రి సి. బి. గుప్తకు ఏకగ్రీవంగా అధికారం ఇవ్వబడినదని తెలిపారు.

పూర్వ మంత్రివర్గ పక్ష ప్రతినిధి ఒకరు ఇట్టినిర్ణయం ఏకగ్రీవంగా తీసుకొనబడలేదని పదిహేనుమంది సభ్యుల ఎంపికకై తిరిగి సమావేశం జరుపబడగలదని అన్నారు.

ప్రజల ఆహార అలవాట్ల మార్పు

గృహిణులు తోడ్పడాలని శ్రీ పాటిల్ అభ్యర్థన

బొంబాయి, మే 10

దేశ ప్రజల ఆహార అలవాట్ల మార్చుడంలో గృహిణులు తోడ్పడాలని కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి, శ్రీ ఎస్ కె. పాటిల్ కోరారు.

ఈ విధంగా చేయడంవల్ల దేశాన్ని ఆహార స్వయం సమృద్ధం చేయడంలోనే కాక ప్రజలు తీసుకొనే ఆహారపు విలువను పెంచడంలో గూడా తోడ్పడిన వారవుతారని గృహిణులకు వీరు సలహా ఇచ్చారు.

బొంబాయి వైడబ్ల్యు. సి. ఎ. కు పోషకాహార విలువనుగూర్చి ప్రచారం చేయడానికి ఇవ్వబడిన స్టేషన్ వాగెన్ మరియు ట్రెయిలర్‌ను ప్రారంభోత్సవం చేస్తూ ఈ మంత్రి పై విధంగా అన్నారు వీరిని యునైటెడ్ స్టేట్సు గోధుమ అసోసియేషన్ బోర్డు వై. డబ్ల్యు. సి. ఎ. కు విరాళంగా ఇచ్చింది.

జొన్నపంటలో యీసంవత్సరం 25 శాతం తగ్గుదల

హైదరాబాద్, మే 10

1961 డిసెంబర్ మాసాంతమునకు రెండవ అంచన ప్రకారం ఆంధ్ర ప్రదేశులో జొన్నపంట 51,61,200 ఎకరాల్లో వేయబడింది గత సంవత్సరము యిదేకాలంలో 54,47,700 ఎకరాలలోను, గత 5 సంవత్సరాలలో సగటున 54,24,000 ఎకరాలలోను యీపైరు వేయబడింది. ప్రస్తుత అంచన ప్రకారం గత సంవత్సరము కన్నా 6 శాతం, గత 5 సంవత్సరాల కన్నా 5 శాతం తక్కువ సేద్యంచేయబడింది. తూర్పు-గోదావరి, అనంతపూర్, హైదరాబాద్, వరంగల్ జిల్లాలలో తప్ప మిగతా అన్ని జిల్లాలలో తక్కువ భూమియే సేద్యము చేయబడింది. 1961 జులై నుండి సెప్టెంబర్ రెండవ వారంవరకు వర్షాలు లేనందున అన్ని జిల్లాలలో కరీవుజొన్న దెబ్బతిన్నది. అయితే రబ్బీపంట మాత్రం సంతృప్తికరంగానే వుంది.

ఈసంవత్సరం మొత్తము జొన్న పంట 8,68,500 టన్నులని అంచన. గత సంవత్సరం 11,41,500 టన్నులు. గత 5 సంవత్సరాల సగటు పంట 9,94,000 టన్నులు వుంది. అనగా గత సంవత్సరంకన్నా 25 శాతం, గత 5 సంవత్సరాలకన్నా 13 శాతము తక్కువ పంటపండింది. ఇంత పంట పడిపోవుటకు కారణం కరీవు పంట కాలంలో వర్షాలులేకపోవుటే

గుంటూరు, నెల్లూరు, కర్నూలు, అనంతపూర్, మహబూబ్‌నగర్, నల్లగొండ, వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలలో యీ పంట ముఖ్యమైనది. రాష్ట్రములోని జొన్న సేద్యము జరుగు భూమిలో 79 శాతం యీజిల్లాలలోనేవుంటుంది.

16 సంవత్సరాలు ఉద్యోగం చేసిన సబ్-ఓవర్‌సియర్లు

ఉద్యోగంనుండి తొలగింపబడగా ముఖ్యమంత్రికిఇంజనీయర్స్‌సంఘ నివేదిక

హైదరాబాద్, మే 10

5 గురు సబ్-ఓవర్‌సియర్లనుఅర్హత లేనివారిగా పరిగణించి వారిని వారి ప్రస్తుత ఉద్యోగాల నుండి తొలగించిన విషయంలో త్వరగా కల్పించుకోవాలని హైదరాబాద్ ఇంజనీయర్సుసంఘం ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యకు సమర్పించిన నివేదికలో అభ్యర్థించనయినది.

శ్రీయుతులు శాంతయ్య, బసయ్య నర్సిములు, సయ్యద్ ఖాజా, రంగారావుగారలు అనర్హులని పరిగణించి, అర్హత సంపాదించుకొనుటకు వారిని ఉద్యోగాలనుండి తొలగించి, కొంత వరకైనా వ్యవధి నివ్వకుండా ప్రభుత్వం ఒక ఉత్తర్వును జారీచేసింది.

ఈ 5 గురు సబ్-ఓవర్‌సియర్లు 16 సంవత్సరాలు ఉద్యోగంచేసినవారు. అవిభక్తహైదరాబాద్ ప్రభుత్వమునకు రించిన విధాన ప్రకారం వీరు 5 సంవత్సరాలు మేస్త్రీలుగా పనిచేసినతరువాత సబ్-ఓవర్‌సియర్లుగా ప్రమోట్ చేయబడ్డారు. సబ్ ఓవర్‌సియర్లుగా వారి పని సంతృప్తికరంగా యుంటే ఉద్యోగంలో స్థిరపరచాలి. కాని స్థిరపరచుటకు బదులు వారికి కొన్ని పరీక్షలు పెట్టి, వాటిని పూరించలేదని ఉద్యోగం నుండి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసిందట. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు రాష్ట్ర పునర్విభజన చట్టానికి వ్యతిరేకమయినదని నివేదికలో పేర్కొనబడింది.

కత్తిపోట్లవల్ల ఒకవ్యక్తి మరణం

సికింద్రాబాదు, మే 10

మే 8న సికింద్రాబాదు రోపేతన్ బజార్‌లో జరిగిన కలహ సందర్భంగా కత్తిపోట్లు తిన్న బాబురావు అను వాడు మొన్న రాత్రి గాంధి వైద్యాలయంలో మరణించాడు. గాయపడిన మరో వ్యక్తి వెంకటస్వామి కోలుకుంటున్నాడు. ఈ సందర్భంగా పోలీసు లక్ష్మీనారాయణ అనువ్యక్తిని అరెస్టు చేసింది.

పైముగ్గురు వ్యక్తులు బాంధవ్యము కలిగియున్నారని, లక్ష్మీనారాయణ యింట్లో నివసిస్తున్న బాబురావు అనుమతి లేకుండా ఏవో కొన్ని నిర్మాణాలు చేశాడని, లక్ష్మీనారాయణ నిర్మాణములను వ్యతిరేకించాడని తుదకు మే 8న రాత్రి బాబురావు వెంకటస్వామి అనువారల పైబడి చాకుతో గాయపరచాడని తెలిసింది.

అల్జీరియా సమస్యపై సంప్రదింపులు

యుద్ధచర్యల అంతానికి కృషి జరుగగలదా?

ప్యారిస్, మే 10

ఫ్రాన్సు మరియు ముస్లిం లిబరేషన్ ఫ్రంట్ మధ్య అల్జీరియాలో యుద్ధచర్యల అంత మొందించడానికై సంప్రదింపులు త్వరలో ప్రారంభం కాగలవని విశ్వసింపబడుతున్నది.

ట్యూనిస్‌లోని అల్జీరియా రిపబ్లిక్ తాత్కాలిక ప్రభుత్వం అల్జీరియా యొక్క ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తున్నది. ఇలియస్‌లో జరిగే సంప్రదింపుల్లో ఎట్టి విధానాన్ని అవలంబించాలో త్వరలో నిర్ణయాన్ని తీసుకోగలదు.

గ్రామప్రాంతాలలో సురక్షిత గృహాలు

అగ్ని క్రిములనుంచి రక్షణ

న్యూఢిల్లీ, మే 10

ఇళ్ళకప్పులకు వుపయోగించే టాటాకులు, రెల్లుగడ్డి క్రిమికీటకాదుల వల్ల చెడిపోకుండానూ అగ్నికి ఆహుతి కాకుండానూ రక్షణ కల్పించడానికి డెహ్రాడూన్‌లోని వనవిజ్ఞాన పరిశోధనా సంస్థవారు రూపొందించిన పద్ధతులు కేంద్ర నిర్మాణాలు, గృహాలు, సరఫరాల మంత్రిత్వశాఖ తాలూకు జాతీయ భవన నిర్మాణ సంస్థ ఆంగ్లంలోనూ, హిందీలోనూ ప్రచురించిన సచిత్ర కరపత్రములో వివరించబడ్డాయి.

టాటాకులతోను, రెల్లుతడితో రకాల గడ్డితోనూ నిర్మించబడిన పైకప్పులు ప్రస్తుతము 2 లేక 3 సంవత్సరాలు మాత్రము వుంటాయి. పై ప్రక్రియలవల్ల ఆకప్పులు 12లేక 15 ఏళ్ళపాటు చెడిపోకుండా వుంటాయి.

అగ్ని క్రిములవల్ల చెడిపోకుండా వుండడానికి 3 శేర్ల బోరిక్ ఆసిడ్, 5 శేర్ల జింక్ క్లోరైడు. 1 శేరు మైలుతుత్తి, 6 శేర్ల సోడియం డైక్రొమేటు 20 గ్యాలనుల నీటిలోకలిపి 5 కిరసనాయిల్ డబ్బాలలో పోయాలి. వీటన్నింటినీ కలిపిన ద్రవము శేరు రు. 2లు. ఈ ద్రవము 1 శేరుతో 10 శేర్ల గడ్డి లేక 10 టాటాకులకు సరిపోతుంది.

క్రిమికీటకాదులనుండి టాటాకులు లేక గడ్డి చిరిగిపోకుండా వుండాలంటే 8శేర్ల మేతుత్తం, 8 శేర్ల సోడియం డైక్రొమెటు 40 గ్యాలనుల నీటిలో మిశ్రమముచేసి 10 కిరసనాయిల్ డబ్బాల ద్రవం తయారు చేయాలి. ఆ ద్రవం శేరు ఖరీదు రు. 1-50 లు. ఇది 30 శేర్లగడ్డిని, లేక 30 టాటాకులకు వుపయోగించడానికిసరిపోతుంది. ఈ రెండు ద్రవాలు మూతలు లేని పీపాలలోగాని, కాంక్రీటు గోతులలోగాని, కాంక్రీటు చేసిన రాతి గోతులలోగాని తయారు చేయాలి.

టాటాకులు లేక వదులుగా కట్టుకట్టిన గడ్డి ఆ ద్రవంలో ముంచి అవి అందులోపూర్తిగా తడిసేట్లుచూడాలి. క్రిమిదోషం లేకుండా చేయడానికి గడ్డిని 6 గంటలు అందులో నానవేయాలి. క్రిమిదోషము అగ్నిరక్షణలకు 36 గంటలు నానవేయాలి. టాటాకులను అదేవిధముగా వరుసగా 24గంటలు, 48గంటలు నానవేయాలి.

ఢిల్లీకి ప్రధాని నెహ్రూ తిరిగి రాక

న్యూఢిల్లీ, మే 10

టాగూరు శతజయంత్యుత్సవాలలో పాల్గొని కలకత్తా నుండి ప్రధాని నెహ్రూ నేటి ఉదయం ప్రత్యేక విమానములో న్యూఢిల్లీకి తిరిగి వచ్చారు.

టాగూర్ ప్రబోధించిన 'మానవైక్యత'

ఆయన ప్రసిద్ధికి మూలమని శ్రీ కాళేశ్వరరావు అభిభాషణ

హైదరాబాద్, మే 10

రవీంద్రనాథ టాగూర్ శతజయంత్యుత్సవసభ మే 8 వ శాఖ ఖున 6 గంటలకు శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో గ్రంథాలయం అధ్యర్యాన జరుపబడింది. ఆంధ్రప్రదేశ్ శాసనసభాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు. టాగూరు కవిగా ప్రసిద్ధి చెందటానికి ఆయన ప్రబోధించిన మానవ ఐక్యత మూలకారణం. భారతీయ ఆధ్యాత్మిక సిద్ధాంతాలను పునరుద్ఘాటిస్తూ, ప్రతి జీవిలోను భగవంతుడున్నాడనే దైవచింతన టాగూరు మహాకవికలగజేశారు. మహర్షి దేవేంద్రనాథ టాగూరు అడుగు జాడల్లో నిజంగా మహర్షిగా సంచరించారు. భారత జాతిలో జాతీయతను రంగరించిపోసి, చైతన్యం కల్గచేసిన మహా మేధావి శ్రీ టాగూరు అన్నారు శ్రీ కాళేశ్వరరావుగారు

శ్రీ రాయప్రోలు సుబ్బారావు గారు సభలో ప్రసంగిస్తూ, గురుదేవ్‌తో తమకున్న పరిచయం, సన్నిహిత్వం గురించిచెప్పారు. రవీంద్రుని సౌందర్యపిపాస, ప్రకృతిలో లీనమయి సృజనాత్మక రచనలు చెయ్యడం చాలా ప్రశంసనీయం. శాంతినికేతన వాతావరణంలో ఏదో ప్రత్యేకమైన మహత్తు కనిపిస్తుంది. చదువులేని వారి సంస్కృతి నర్థం చేసుకునే ఆసక్తి టాగూరుతో ఉండేది అన్నారు లోతు శ్రీ రాయప్రోలు. రవీంద్రుని భావాలు తెలుగు నేతలో పూర్తి రమణీయత పొందినవనీ, అయినా అనువాదాలద్వారా వే ప్రజలు టాగూరు రచనలు ప్రశంసిస్తున్నప్పుడు స్వతస్సిద్ధమైన రచనలు చదివితే ఇంకా ఆహ్లాదకరంగా ఉంటాయన్నారు. రవీంద్రుని నాటకాలు వర్ణిస్తూ, రవీంద్రుడు వాల్మీకి వంటి మహర్షి అని, వాల్మీకి పాత్ర ఆయనకు చాలా ఇష్టమని, నాటకాలలో ఆయన కూర్చే ఆశ్చర్యకరమైన సంఘటనలు ప్రేక్షకులను అలరిస్తాయని శ్రీ రాయప్రోలు సుబ్బారావు గారు ఉద్ఘాటించారు.

శ్రీ మల్లవరపు విశ్వేశ్వరరావు గారు టాగూరు మానవతా సిద్ధాంతాలు నిర్వచిస్తూ, ఆయన సుందర కవితలో, సత్యం ప్రకృతి జ్యోతి ఆయనచేసిన పరమేశ్వరుని కీర్తనను ప్రశంసించారు. రవీంద్రుని లోని విశాల దృక్పథమే ఆయనను మహోన్నతమైన వ్యక్తిగా, రచయితగా చేసిందని నుడివారు విశ్వేశ్వరరావు గారు.

శ్రీ జాలంత్రపు రజనీకాంతరావుగారు రవీంద్ర గీతావళి కావ్యముగా వినిపించారు. భాషా నిలయ కార్యదర్శి శ్రీ పోతుకూచి సాంబశివరావు టాగూరు శత జయంతి ఉత్సవాల ప్రాముఖ్యము ఉగ్గడించి, చివరలో వందన సమర్పణ చేశారు.

విశ్వవిద్యాలయాలలో 'టాగూర్ ఛేర్'

యేర్పాటు చేయుటకు వాటి నభ్యర్థించనున్నట్లు శ్రీరామానుజరావు వెల్లడి

హైద్రాబాద్, మే 10

నాటక, చిత్ర కళలలోను, సంగీతములోను విశ్వభారతిలో ఉన్నత శిక్షణ నిప్పించుటకై విద్యార్థులకు నెలకు రు. 150 ప్రకారం బహుమానాలను ప్రకటించుటకును, అందుకు వీలుగా రాష్ట్రములోని మూడు విశ్వవిద్యాలయాలలో "టాగూర్ ఛేర్" నేర్పాటు చేయాలని వాటిని కోరుటకును టాగూర్ శత జయంత్యుత్సవ కమిటీ తలపెట్టిందని కమిటి కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు తెలిపారు.

పోర్చుగీస్ వ్యతిరేక ప్రదర్శనలు

లండన్‌లోని దౌత్య కార్యాలయం ముందు

లండన్, మే 10

అంగోలాలో పోర్చుగీస్ సైనికులు ఆఫ్రికన్‌ల మూగ ఉమ్మడిగా చంపి వేస్తున్నందుకు నిరసనగా లండన్‌లోని పోర్చుగీస్ దౌత్య కార్యాలయము ముందు ప్రదర్శనలు జరుపబడినవి.

ఈ ప్రదర్శనలలో 30 మంది బ్రిటిష్ పార్లమెంటు సభ్యులు గూడ పాల్గొన్నారు. వీరికి ఫెన్నర్ బ్రాక్‌వే నాయకత్వం వహించారు.

అంగోలాలో సెన్సార్‌షిప్ విధింపు

లిస్బన్, మే 10

అంగోలా నుండి యథార్థ సమాచారము బయటికి పొక్కకుండాఅన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు వార్తల పంపే సంస్థలపై పోర్చుగల్ ప్రభుత్వం సెన్సార్‌షిప్‌ను విధించారు.

పంజాబీసూబాపై నెహ్రూతో చర్చలు

ఢిల్లీకి మాస్టర్ తారాసింగ్-ఫతేసింగ్‌ల ప్రయాణం

అమృతసర్, మే 10

శిరోమణి అకాలిదళ్ సీనియర్ ఉపాధ్యక్షుడు సంత్ ఫతేసింగ్ మాస్టర్ తారాసింగ్ వెంట నేటి ఉదయం కారులో ఢిల్లీకి బయలు దేరారు. వీరు పంజాబీ సూబా సమస్యపై వచ్చే శుక్రవారం ప్రధాని నెహ్రూను కలువగలరు.

ఈ ఇద్దరు నాయకులు ఢిల్లీకి బయలుదేరేముందు అకాలి తఖ్త్ వద్దకు వెళ్ళి తమ సంప్రదింపులు ఫలప్రదం కావాలని ప్రార్థన చేశారు. ఢిల్లీకి బయలుదేరే ముందు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పంజాబీ సూబా నిర్మాణం తప్ప మరేదీ సిక్కుల సంతృప్తి పరచజాలదని తెలిపారు.

ఇండియా-పాకిస్తాన్‌ల సంబంధాలు

ప్రోత్సాహకరంగానే ఉన్నాయని పాక్ రాయబారి అజీజ్ అహ్మద్

లాస్‌ఏంజిల్స్, మే 10

ఇండియా-పాకిస్తాన్‌ల సంబంధాలు బాగు పడుతున్నా కాశ్మీర్ సమస్య అవరోధంగానే మిగిలిఉన్నదని ఇక్కడి పాకిస్తాన్ రాయబారి అజీజ్ అహ్మద్ పేర్కొన్నారు.

లాస్ ఏంజిల్స్ లా సొసైటీ హాలులో ప్రసంగిస్తూ ఇండియా - పాకిస్తాన్‌లు తమ ప్రజల ఆర్థిక పరిస్థితుల అభివృద్ధి పరచి ప్రజాస్వామిక పద్ధతులలో ఏ విధముగా అభివృద్ధి సాధింపబడగలదో ఇతర దేశాలవారికి మార్గదర్శకంగా ఉండేలా చూపాలని అన్నారువీరు.

భారతదేశంతో పాకిస్తాన్ స్నేహ సంబంధాలనేర్పరచుకొనగోరుతున్నది. పరిస్థితులు ప్రోత్సాహకరంగానే ఉన్నాయి అని అజీజ్ అహ్మద్ తెలిపారు.

షోంబేనునిర్బంధములో ఉంచడానికిశాసనము

కాంగో ప్రభుత్వ ప్రకటన

లియోపాల్డ్‌విల్లి, మే 10

రాజ్య భద్రతకు భంగం కలిగించాడనే అభియోగంపై ఎట్టి విచారణ లేకుండా ఆరువెలపాటు ప్రవిడెంటు షోంబే నిర్బంధంలో ఉంచడానికి కాంగో ప్రభుత్వం నేడు నిర్బంధీకరణ శాసనాన్ని ప్రచురించినది.

కాంగో సైనికులచే షోంబే అరెస్టు చేయబడినా 18 రోజులకు కాంగోవిదేశాంగ మంత్రి పైరిలి అడొలా ఈ శాసనాన్నిప్రకటించారు. షోంబేవెంట ఉన్న కటాంగా విదేశాంగ మంత్రి ఎవరి స్టెకింబాపై గూడా ఇట్టి ఆరోపణే చేయబడింది.

అంగోలాలోపోర్చుగల్ దమననీతి

అంతర్జాతీయ శాంతికి భంగకరంగా ఉన్నదని జోరిన్ ప్రకటన

న్యూయార్క్, మే 10

అంగోలాలో పోర్చుగల్ ప్రజల ఘోరమయినరీతిగా పీడిస్తూ అంతర్జాతీయ శాంతికి భంగం కలిగిస్తున్నదని సోవియట్ యూనియన్ నేడు ఆరోపించినది.

సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షునికి సోవియట్ ప్రతినిధి వలేరియన్ జోరిన్ ఒక లేఖను వ్రాస్తూ సమితి అక్కడిపరిస్థితుల అదుపులోనికి తీసుకొనరావడానికి చేస్తున్న కృషి ఏమిటో సభ్యత్వరాజ్యాలకు తెలుపవలెనని కోరారు.

లావోస్‌పై జనివా సమావేశం

పాశ్చాత్య రాజ్యాల వైఖరి

ఆస్లో, మే 10

మే 12 వ తేదీన జెనివాలో లావోస్ పై ప్రారంభమయ్యే 14 రాజ్యాల సమావేశంలో రైట్‌వింగ్, తటస్థ, మరియు కమ్యూనిస్టు అనుకూల లావోస్ ప్రతినిధి వర్గాలంటూ వేర్వేరుప్రతినిధివర్గాలుపాల్గొనడాన్ని పశ్చిమ రాజ్యాలు వ్యతిరేకించగలవని లావోస్‌కు ఒకే ఒక ప్రతినిధివర్గము ఉండాలని ఇవి వాంఛిస్తున్నాయని తెలిసింది.

ఇంకా పశ్చిమరాజ్యాలు ఈజెనివా సమావేశంలో కేవలంలావోస్‌సమస్యే చర్చింపబడాలని ఆగ్నేయ ఆసియా ముఖ్యముగా దక్షిణ వియత్‌నామ్ సమస్యలన్నీ దీనిలో చర్చకు తేప్రయత్నించ కూడదని గూడ కోరుతున్నాయి.

వరకట్న పద్ధతికి అసభ్య కరపోస్టర్ల ప్రదర్శనకు స్వస్తిచెప్పాలి

సికింద్రాబాద్ ఆర్యసమాజ్ వార్షికోత్సవ మహిళాసదస్సులో రెండు తీర్మానాలు

సికింద్రాబాద్, మే 10

వరకట్న పద్ధతిని రూపుమాపాలని, అసభ్యకర సినిమా పోస్టర్ల ప్రదర్శనము అరికట్టాలని కోరుచు ఇచట హిందీ విద్యాలయ ప్రాంగణములో సికింద్రాబాద్ ఆర్యసమాజ్ 60 వ వార్షికోత్సవసందర్భమున నిన్న జరిగినమహిళా సదస్సులో రెండు తీర్మానాలు ఆమోదింపబడినవి. సదస్సును శ్రీమతి లలితాసచార్ ఆరంభించారు.

ఈ సందర్భమున శ్రీమతి సచార్ ఉపన్యసిస్తూ స్త్రీలు తమ పుత్రుల యొక్కయు, పుత్రికల యొక్కయు వివాహాలలో వరకట్నమును తీసుకొనుటగాని, యిచ్చుటగానిమానాలని అభ్యర్థించింది. వివాహాల విషయంలో జరుగుచున్న యీవిధమైన జేరాలవల్ల స్త్రీ జన్మాభ్యుదయము దెబ్బతినుచున్నది. వరకట్నాలపైతో మోజుచూపు తలిదండ్రులను యువతులయిన బాలబాలికలు

సెంట్రల్ రైల్వే
నోటీసు

ప్రయాణీకుల సౌకర్యార్థము స్టేషనులలో సింగిల్ ప్రయాణపు టికెట్లు అడ్వాన్సుగా యివ్వబడుచున్నవి. ప్రస్తుతము ఆ స్టేషనుల నుండి ప్రారంభించి యిచ్చుచున్నట్టు కాకుండా, అక్కడి నుండి తిరుగు ప్రయాణమునకు కూడా టికెట్లు ఇవ్వబడుచున్నవి.

సూచన: బొంబాయి వి. టి. యందు మద్రాసునుండిబొంబాయి వి. టి. కి ప్రయాణపు టికెట్లు యివ్వబడును. అట్టి టికెట్లు ఒక మాసము అడ్వాన్సుగా మాత్రమే చెల్లును. ప్రయాణీకుడు టికెట్ కొని ప్రయాణము నిశ్చయించుకొన్న తరువాత టికెట్ పై ప్రయాణపు ఆరంభపు తేదీ చూపించబడును. తేదీ గుర్తించిన తరువాతనే ప్రయాణము ప్రారంభించుటకు టికెట్ చెల్లును.

టికెట్ పై గుర్తించిన తేదీకాక ఇతర తేదీలలో ప్రయాణము చేయు ప్రయాణీకులు టికెట్ లేని ప్రయాణీకులుగా భావించి, ఆ నిబంధనల ప్రకారము నిలిపివేయబడుదురు.

అట్టి టికెట్లు కలిగియున్న ప్రయాణీకులు అమలులోవున్న మామూలు నిబంధనల ప్రకారము రిజర్వేషనులు కలిగియుండెదరు. అయితే అట్టి టికెట్లను ఏ విధమైన రిజర్వేషన్ ప్రాధాన్యతలో చేర్చబడవు.

మెసర్స్ కల్వసూర్య వారా మరియు కంపెనీ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
బోర్డు నెం. 4419
హైద్రాబాద్, మే 10

(క్వింటల్ ధరలు)

నాణకశాలు	58-00 61-00
గర్కులు	52-00 54-00
పాలకుర్లు	57-00 59-50
24 నంబర్లు	62-50 64-00

అనిల్ బేరింగ్ స్టోర్స్
163, నారాయణ్ ధారుపీథి,
బొంబాయి-3.
ఫోన్:235 2 గ్రామ్స్:ఫిఫ్ స్టోర్స్

అధికారము పొందిన స్టాకిస్టులు
ఎస్. కె. ఎఫ్
&
ఎస్. బి. సి.
బేరింగ్స్
ఇంగ్లీషులో సంప్రదించండి.

బంగారుతీగెలు	64 00 70-00
గుజ్జులు	59 0 60.50
గొర్రెతోలియ్యం	49.00 51 50
కుసుమలియ్యం	59.00 61-00
దొడ్డులియ్యం	52-50 55-00
వెంబర్లు	55-0 59 50
సాంబర్లు	64-00 68.00
కొత్తసాంబర్లు	84 00 89 50
మాకులు	89-00 99-50
వరంగల్ సాం. పా.	74-50 75 00
బిన్నీ గోధుమలు	58-00 56-50
కర్నూలు గోధుమలు	50-00 53 50
కుస్మిలు	50-00 53 50
కందులు పెద్దవి	41-00 44-00
కందులు చిన్నవి	38-00 41-00
పెసలు	51 00 55-50
శెనగలు	44 50 47-00
తెల్లజొన్నలు	28-00 35 00
పెసర్లు కొత్త	52 00 56-00
తెల్లజొన్నలు	36-50 39-00
మిరపకాయలు	82 00 84-00
పసుపు	100-00 210-00
ఉల్లిగడ్డ కొత్త	87-00 98 00
చింతపండు కొత్త	9-00 18-00
నల్లపులుపులు	65-00 90-00
తెల్లపులుపులు	32-00 32-50
సద్దలు	145-00 168-00
పెద్ద కందిపప్పు	56-00 57-50
చిన్న కందిపప్పు	52-00 53-50
శెనగపప్పు	53-00 56 50
పెసరపప్పు	72-00 76-00
మినుపపప్పు	70-00 73-00
ఆముదాలు	65-00 66-00
లంకపిండి	43-00 44-00
ఇలాతిదాన చిం. 18	85-00 88-00

'అన్నపూర్ణ' శిఖరారోహణ
భారతీయ జట్టును జాతీయ నాయకుల అభినందనలు

న్యూఢిల్లీ, మే 10

అన్నపూర్ణ శిఖరం మూడు (24,859 అడుగులఎత్తుగల)ను అధిరోహించినభారతీయజట్టును అభినందిస్తూ రాష్ట్రపతి ఇతరనాయకులూ సందేశాలు పంపారు:-

రాష్ట్రపతిసందేశం:- "అన్నపూర్ణ శిఖరం మూడును అధిరోహించి ఘన విజయాన్ని సాధించిన మీకూ, మీజట్టు సభ్యులకూ హృదయపూర్వక అభినందనలు మీసంకల్పశక్తి, అన్వేషణశక్తి భారత యువజనులను మహత్తర విజయాలను సాధించడానికి ప్రేరేపించగలవని నావిశ్వాసం. మీరు సుఖసంతోషాలతో వర్ధిల్లుగాక."

ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూయీ ఉదయంశాంతినికేతన్‌కు బయలుదేరుతూ పాలం విమానాశ్రయంనుంచి యీక్రింది సందేశాన్ని పంపారు:-

"అన్నపూర్ణ శిఖరాధిరోహకులకు నా హృదయపూర్వక అభినందనలు."

రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ సందేశం:- "అన్నపూర్ణ పర్వత శ్రేణిలోని ఇంతకుముందు ఎక్కని ఆఖరుశిఖరాన్ని మీరు అధిరోహించి విజయాన్ని సాధించినందుకు నా హృదయపూర్వకమైన అభినందనలు. మీయీ విజయం భారత సాయుధదళాలకు గర్వకారణం. త్వరలోనే మిమ్మునలను కలుసుకోడానికి ఎదురుచూస్తున్నాను."

కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాలమంత్రి డా॥ హుమాయూన్ కబీర్ సందేశం:- "ఒక భారతీయజట్టు మే 8వ తేదిన అన్నపూర్ణ శిఖరాన్ని అధిరోహించిన దని తెలుసుకుని చాలాసంతోషించాను ఈజట్టు నాయకునికీ, సభ్యులకూ నా హృదయపూర్వక అభినందనలు. రవీంద్రుని శతజయంత్యుత్సవ సందర్భంలో యీశుభవార్తలను వినడం కడుసంతోషం.

భారతీయ పర్వతారోహక శిక్షణ సంస్థ పంపిన సందేశం:- "మీరు అఖండవిజయాన్ని సాధించినందుకు మాకుకడుసంతోషం. మాహృదయపూర్వక అభినందనలను స్వీకరించండి. భారత నౌకాదళ ప్రధాని వైస్ అడ్మిరల్ ఆర్. డి. కటారీ సందేశం:- "మీరుసాహసంతో సాధించినవిజయం నిక నౌకాదళం ఎంతో గర్విస్తున్నది."

విజయవాడలో హరిజన, క్రైస్తవసంఘ కార్యకర్తలసభ

విజయవాడ, మే 10

మే 2న యిచట జరిగిన ఆంధ్రప్రదేశ్ హరిజన-క్రైస్తవసంఘ కార్యకర్తల సభకు శ్రీఇందుపల్లి జాన్ అధ్యక్షత వహించారు. పశ్చిమ గోదావరి తూర్పుగోదావరి, ఖమ్మం, గుంటూరు, కృష్ణా జిల్లాలనుంచి ప్రతినిధులు ఇందు పాల్గొన్నారు. ప్రార్థనానంతరం ఆంధ్రరాష్ట్ర హరిజన క్రైస్తవ సంఘ అధ్యక్షులు, కాంగ్రెసు నాయకులు శ్రీ అప్పికట్ల జోసఫ్‌గారు అఖిల భారత క్రైస్తవ రాజకీయ మహాసభ జరుపవలసిన అవశ్యకతను వివరించి అందరు సహకరించవలసినదిగా ప్రార్థించారు. ఆంధ్ర దేశములో క్రైస్తవులకు జరిగిన అన్యాయములను ఆయన వివరించారు.

తదుపరి శ్రీ పి. డేనియల్‌గారు అఖిలభారత క్రైస్తవ రాజకీయ మహాసభ కృషిని వివరించారు. శ్రీ సంజీవయ్య నిరాడంబర ప్రవర్తనవల్ల కాంగ్రెసు పేదలలోను మధ్యతరగతి వారిలోను బలపడుచున్నదనిరి.

తదుపరి టి. రామానుజం ఎన్. మైకెల్, ఎన్. ఆనందము మొదలగువారు వుపన్యసించిరి.

గత ఏప్రిల్ నెలలో హైద్రాబాదు జిల్లా గ్రామీణ ప్రాంతాలలో సమాచార పౌర సంబంధాల శాఖ

హైద్రాబాదు జిల్లా బుర్రకథ దళంవారిచే 12 బుర్రకథలు చెప్పించినది. మొత్తం 8500 మంది దాకా ప్రజలు హాజరయి బుర్రకథలు విన్నారు.

యెర్ర నువ్వులు	110-00 115-00
అల్లం	68-00 75-00
యెల్లిగడ్డ	59-00 70-00
పల్కునూనె	21-68 21-75
ధనియాలు	85 00 92-00
ఆలుగడ్డ	

వెండి, బంగారు ధరలు

సముద్రాల రామవులు గారి చంద్రయ్య సిద్దంబర్ బజారు
ఫోన్ నెం. 4890.
హైదరాబాదు, మే 10

బంగారము	189-50
ఆభోక్ చీరలు	140-00
నవరస్	92-00
వెండి 100 తు.	284-00
చిల్లర	2-57

అమెరికన్ శాంతిదళం ఏర్పాటు
ప్రధాని నెహ్రూ ఆమోదం
తెల్పారని డైరెక్టర్ సార్జెంట్ శ్రైవర్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 10

ప్రెసిడెంటు కెనెడీ తలపెట్టిన అమెరికన్ శాంతిదళం నిర్మాణానికి ప్రధాని నెహ్రూ హృదయపూర్వకమైన ఆమోదం తెలిపినట్లు శాంతిదళం డైరెక్టరు సార్జెంటు శ్రైవర్ యీ మధ్య పత్రికల వారికి తెల్పారు.

ఢిల్లీ వచ్చిన శ్రీ శ్రైవర్ ఇక్కడ ఉన్న అధికారులతో సమాలోచనలు జరిపారు. తాను జరిపిన ఈ "పరిశీలనాత్మక సమాలోచనలు సామరస్యపూర్వకంగా సహకార ధోరణిలో జరిగినవి. ఈ రెండు దేశాలకు ఉభయకారకంగా ఉండగల పథకాన్ని ఏర్పాటుచేసి, నిర్వహించటానికి ఈ సమాలోచనలు దారి తీయగలవని ఆశిస్తున్నాను" అన్నారు శ్రీ శ్రైవర్. భారత నాయకులు ఈ పథకం పట్ల చూపిన ఉత్సాహ భరితమైన ఆమోదము ఇండియాలో శాంతిదళం ఆశయము నెరవేరగలదన్న "ఆశాభావము" తనకు కల్గించిందన్నారాయన.

శ్రీ శ్రైవర్ కరాచీకి బయలుదేరే ముందు ప్రధాని నెహ్రూ ఉపరాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్, ఆర్థిక మంత్రి మురార్జీ దేశాయ్, రక్షణ మంత్రి కృష్ణమీనన్, ఆహార శాఖ మంత్రి ఎస్. కె. పాటిల్; వ్యవసాయ మంత్రి పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ సమాజాభివృద్ధిశాఖమంత్రి ఎస్. కె. డే. ఆరోగ్య శాఖమంత్రి డి. పి. కర్మార్కర్. విద్యా మంత్రి డాక్టరు కె. ఎల్. శ్రీమాలి శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి హుమయూన్ కబీర్, ప్రధాన కార్యదర్శి ఆర్. కె. నెహ్రూ, విదేశాంగ శాఖ కార్యదర్శి ఎం. జె. దేశాయ్ ఇంకా పలువురు సీనియర్ ఉద్యోగులను కలుసుకొన్నారు.

"ఈ ప్రతిఒక్కరూ నావట్ల ఎంతో ఆదరణభావం చూపి శాంతిదళ నిర్మాణానికి మంచి మంచి సలహాలు ఇచ్చారు" అనీ, ఇది చాల "ఉపయోగకరమైన సవతృప్తికరమైన అనుభవం" అనీ అనారు. శ్రీ శ్రైవర్.

శ్రీ శ్రైవర్ విలేకరులకు మొదట తాను ఇంతవరకు వెళ్ళి వచ్చిన దేశాలలో తన ఈ శాంతిదళ నిర్మాణ కార్యక్రమానికి సంబంధించిన పురోగతిని క్లుప్తంగా వివరించారు. ఇంతవరకు తన "ప్రయాణానుభవము చాల సంతృప్తికరంగా" ఉన్నదన్నారు. ఘనా, నైజీరియా, టాంగనీకాలలో ఈ పథకంపట్ల కుతూహలం ప్రదర్శించబడినట్లు ఆయన తెల్పారు.

శ్రీ శ్రైవర్ ప్రెసిడెంటు కెనెడీకి బావమరిది. తన సలహాదార్లు ఇద్దరు రోజర్ ఎన్నెస్టు, జోసఫ్ వీలర్ ఇండియాలో ఉండి శాంతిదళం కార్యక్రమాన్ని రూపొందిస్తారని ఆయన చెప్పారు.

విలేఖర్ల ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ శ్రైవర్ ఇండియా వచ్చే శాంతిదళ కార్యకర్తలు ఈ సంవత్సరం చివరలో రావచ్చునన్నారు.

ఇండియా విషయంలో శాంతిదళ కార్యకర్తలు ఈ రంగాలలో పనిచేయగలరని ఆయన సూచించారు

ఈ అమెరికన్ కార్యకర్తలు "ముందుగా ఎటువంటి ఉద్దేశాలు" పెట్టుకునిరారు. ఇండియన్ కార్యకర్తలతో కలిసి వారు ఎక్కడ బాగా పనికి వస్తారని స్థానికులు భావిస్తే అక్కడ ఈ అమెరికన్ కార్యకర్తలు పని చేస్తారు.

వీరికి దౌత్య ప్రత్యేక హక్కులు అంటూ ఏమీఉండవు. రాజకీయ, మత ప్రచారాలు, ప్రలోభాలు వీరి పనిగాదు ప్రతి కార్యకర్త ఇండియా వచ్చేముందు స్థానిక భాషలో మాట్లాడగలిగేవరకైనా నేర్చుకొంటాడు ఈ భాషాశోధన రెండు మొదలు 6 నెలల వరకు ఉంటుంది.

ఇండియాలో ఈ కార్యక్రమము కొద్ది ఎత్తున ప్రారంభమవుతుంది వ్యవసాయ రంగంలో ఇది మొదలు పెడుతారు. అంటే గ్రామాలలో వీరిని నియోగిస్తారు.

ఈ కార్యకర్తలు రెండేళ్ల పాటు ఉంటారు. అవసరమను కొంటే ఈ కాలాన్ని మళ్ళీ పొడిగిస్తారు. వీరికి జీతాలు ఉండవు. తిండి, బట్ట, ప్రయాణ ఖర్చులకు మాత్రం స్వల్పంగా ఇస్తారు.

ఇండియాలో ముఖ్యంగా వ్యవసాయ విస్తరణ, ప్రజారోగ్యం విద్యా రంగాలలో వీరు పనిచేస్తారు.

ఇండియన్లు పనిచేస్తున్న చోట వారిని తీసివేసి వీరు పనిచేయరు.

ఈ శాంతిదళ కార్యకర్తలు తమ విధి నిర్వహణాంతంలో ప్రపంచ సత్పౌరులుగా అమెరికన్ సత్పౌరులుగా ఇతోధిక విజ్ఞాన, నిదేకపంతులుగా రూపొందుతారు, అతి ప్రాచీన భారత సంస్కృతితో కలిగే పరిచయం వారి జీవితాలలో అమూల్యాను భవముగా ఉంటుంది. ఇండియా అమెరికా ప్రజల మధ్య నేటి సన్నిహిత సంబంధాలను మరింత ఆత్మీయం చేయటానికి వీరి కృషి తోడ్పడుతుంది.

"ఈ శాంతిదళానికి ఎటువంటి రాజకీయ ప్రమేయాలు లేవు. చిరకాలంగా రెడ్‌క్రాస్, కీవంటి ప్రపంచ స్వచ్ఛంద సంస్థలు తలపెడుతున్న కార్యక్రమాల వంటి దాన్ని ఈ సందర్భంలో ఒక ప్రభుత్వం పూనుకొని చేస్తున్నది" అని శ్రీ శ్రైవర్ అన్నారు.



ది బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్
బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి గుర్తు



మీకు సంతోషకరమైన వార్త...
2 క్రొత్త
నేషనల్ ఎక్కో
రేడియోలు
ఇవి మీకు ఎక్కువ శ్రవణానందమును కల్గిస్తాయి!

ఇవిగో రెండు అందమైన, క్రొత్త రేడియోలు! వీటిని నేషనల్-ఎక్కో వారు మీకు ఎక్కువ శ్రవణానందమును కల్గించుటకు ఎంతో నాణ్యమైనవిగా తయారుచేశారు. ఇందులో ఒకటి కరెంటు మీద పనిచేస్తుంది, రెండవది డ్రై-బ్యాటరీ మీద పనిచేస్తుంది. ఇవి సొగసైన వీనీర్ క్యాబినెట్లలో అమర్చబడ్డాయి. రెండిటికీ హై-ఫై లౌడ్‌స్పీకర్లు మరియు ఆకర్షణీయమైన డయల్ ప్లేటులు కలవు. వీటిమీదవచ్చే ప్రోగ్రాములు వీనులకు విందుగా ఉంటాయి! ఇవి పూర్తిగా మాన్‌సూన్‌ప్రూఫ్ చేయబడినవి! మీ దగ్గరలోనున్న నేషనల్-ఎక్కో రేడియో డీలరును వీటిని ఉచితముగా పెట్టమని నేడే వినండి!



మోడలు యు-755: ఎసి/డిసి కరెంటు మీద పనిచేస్తుంది. 6 వాల్వులు, 3 బ్యాండులు, టోన్ కంట్రోలు. ధర రు. 325.00. ఎక్సైజ్ మరియు స్థానిక పన్నులు అదనము.

మోడలు బి-755: డ్రై బ్యాటరీ సెట్. 5 వాల్వులు, 3 బ్యాండులు, టోన్ కంట్రోలు. బ్యాటరీ వాడకము చాల తక్కువ. ధర రు. 325.00. ఎక్సైజ్ మరియు స్థానిక పన్నులు అదనము.

నేషనల్-ఎక్కో రేడియోలు శ్రేష్ఠమైనవి — అవి మాన్‌సూన్‌ప్రూఫ్ చేయబడినవి!

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
బొంబాయి . కలకత్తా . మద్రాసు . ఢిల్లీ . పాట్నా
బెంగుళూరు . సికింద్రాబాదు

IWT-GRA 2259

అధికారం పొందిన డీలర్స్:

(1) కాళిదాస్ రేడియోస్
సుల్తాన్‌బజార్, హైద్రాబాద్, ఫోన్: 4594

(2) కాళిదాస్ బి. పురోహిత్
6642, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్, ఫోన్: 7292

(3) హైదరాబాద్ రేడియో హౌస్,
ఆబిడ్ రోడ్, ఫోన్: 4178.

1988 సం॥ నుండి "ఎక్కో" రేడియోలకు నియమింపబడిన డీలర్స్:

నేటి రాత్రి నేటి రాత్రి
హృదయములను రంజింపజేసే ఉత్తమ కథావస్తువు.
మరుపురాని సంగీతము, పాటలతో ఆనందింపచేయు చిత్రం.
డి. బి. ఎన్. వారి
పెండ్లిపిలుపు
(తెలుగు)
అశోక్ చిత్రాలక్ష్మి
హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.
నేడు 3 ఆటలు: 2-30, 6-0, 9-30
ముందుగా మీ సీట్లు బుక్ చేసుకోండి!

—పూర్ణా రిలీజ్

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ
శుక్రవారం, మే 12
405.4 మీ (740 కిలోసై)
ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 అలమేలూ వెంకటేశన్, 7-40 గాంధీ కథ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా. 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసార సమాప్తి.
మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము. (విజయవాడనుండి రిలే), 1-00 స్త్రీలకు (హిందీ), 1-30 నాట్‌బాను: ఖయాల్, 1-50 తె-వా, 2-00 వాద్య సంగీత్, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి
సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూలో కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గాంధీకథ (హిందీ). 7-30 కర్ణాటక సంగీతకచేరీ (మద్రాస్ నుండి రిలే). 9 00 ఆం-వా, 1-15 ఉ-వా, 9-30 నాటిక (విజయవాడ నుండి రిలే), 9-45 సుగమ్ సంగీత్, 10.00 నాట్‌బాను: ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైద్రాబాదు-బి
49.02 మీ (6120 కిలోసై)
ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8.45 ప్రసార సమాప్తి
80.86 మీ (9720 కిలోసై)
మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 1.00 కర్ణాటక సంగీత గోష్ఠి, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2.00 అలమేలూ వెంకటేశన్, 2-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.
60.12 (4990 కిలోసై)
సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9.15 లలిత సంగీత్, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ
357.1 మీ (840 కిలోసై)
ఉ॥ 6-30 సుభోదయం ప్రసారవిశేషాలు, 6-40 భక్తిరంజని: (హైద్రాబాద్ నుండి రిలే), 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ వలె, 7-40 గాంధీ కథ (హైదరాబాదునుండి రిలే), 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.
మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 ఇటూరి విజయేశ్వర రావు: వయొలిన్, 1-30 గానసుధ, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.
సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాస్‌నుండి రిలే). 9-00 ఆం-వా, 9-15 త్యాగరాజ కృతి సమారాధనం, 9-30 కులపతి రారిక నాటక రచన: నిండమూరి శివరామరావు. 9-45 జగ్గయ్యపేట మహమ్మద్ ఖాసిం సాహెబ్, బృందం: బ్యాండు, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఇండియా-చైనా సరిహద్దు వివాదం
చైనా అధికారుల రిపోర్టు పరిశీలన

న్యూఢిల్లీ, మే 10

ఈమధ్య ఇండియా-చైనాసరిహద్దు వివాదంపై అధికార స్థాయిలో జరిగిన సంప్రదింపులపై సమష్టిగా సిద్ధం చేయబడిన రిపోర్టు యొక్క చైనా అధికారులు సిద్ధంచేసిన భాగం భారత ప్రభుత్వంచే పరిశీలింపబడుతున్నది. ఈ జాయింట్ రిపోర్టు కొన్ని నెలల క్రితం ఉభయదేశాల ప్రధానులకు అందచేయబడినది.

నెల్లూరుతాలూకా కారిగ్రామాల్లో గ్రామాధికారుల సమ్మె

హైద్రాబాద్, మే 10

నెల్లూరుతాలూకా గంగవట్నం, కొత్తూరు, మేపాడ్, పోమరాజ్‌పల్లి కావారికా, ఇందుకూర్‌పేట్ గ్రామాధికారులు మొన్న జమాబందిపనిలో చేరలేదని యిచటికందిన సమాచారమును బట్టి తెలియుచున్నది.

నేటిరాత్రి నేటిరాత్రి
మిమ్ముల ఆనందపరచు చిత్రం.
ఎస్. ముఖర్జీ సమర్పించు:
హం హిందుస్థానీ
(ఈస్ట్‌మన్ కలర్)
తా: సునిల్ దత్, ఆషాఫారెఖ్, హెలెన్, జాయ్‌ముఖర్జీ. లీలాచిట్నీస్, ఆగ.
దీపక్ అజంతా
హైద్రాబాద్. సికింద్రాబాద్
రోజు 3 ఆటలు: 3-00; 6-15, 9 30
చిత్రకళాఎక్సర్స్ రిలీజ్.
(Trupix)

6 వ సంయుక్త వారము!
ప్రసాద్ ప్రొడక్షన్స్:
ససురాల్
రాజేంద్రకుమార్, సరోజాదేవి, మహమూద్, లలితాపవార్, అన్వర్ హుసేన్, సుభాషిణి, జయశ్రీగాడ్‌కర్, ధుమల్.
రాయల్ - హైద్రాబాద్.
నేడు 3 ఆటలు:
3-00, 6-15 మరియు 9-30
ప్యారడైజ్ - సికింద్రాబాద్
నేడు 3 ఆటలు:
3-00, 6-15, 9-30 గం॥ మరియు
రమేష్ రీగల్
నిజామాబాద్. లాలాగూడ్.
ప్రకాష్‌పిక్చర్స్ విడుదల
(Trupix)

12 వ సంయుక్త వారము!
ప్రసాద్ ఆర్టు పిక్చర్సు వారి
భార్యాభర్తలు
కమల్ రాజేశ్వర్
హైద్రాబాద్ సికింద్రాబాద్
మరియు శ్రీనివాస్ వరంగల్.
—నవయుగ. నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

జపాన్‌కు భారత సుహృద్భావ ప్రతినిధివర్గం

సర్దార్ స్వర్ణసింగ్ అధ్యక్షతన ప్రయాణం

న్యూఢిల్లీ, మే 10

కేంద్ర ఉక్కుగనులు ఇంధన తైల మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ నాయకత్వములో నేడు ఒక సుహృద్భావ ప్రతినిధివర్గము జపాన్‌కు బయలుదేరింది.

జపాన్ ప్రభుత్వము ఆహ్వానించిన ఈ ప్రతినిధివర్గములో గనులు ఇంధన తైలశాఖ కార్యదర్శి ఎన్. ఎన్. శాస్త్రియర్ అడ్మిరల్ డి.శంకర్. హిందుస్థాన్ స్టీల్స్ లిమిటెడ్ చీఫ్ ఇంజనీర్ కె. ఎన్. జార్జి ఇనుము ఉక్కుశాఖ డిప్యూటీ కార్యదర్శి సి. రామనాథన్ మంత్రి స్వర్ణసింగ్ ప్రయివేట్ సెక్రెటరీ జడ్. ఎస్. జైన్స్ కలరు.

జపాన్‌లో ఉండే పదకొండు రోజుల్లో పారిశ్రామిక కేంద్రాలు ఉక్కు కర్మాగారాలు అలాయ్ ప్రత్యేక ఉక్కు కర్మాగారాలు నౌకా నిర్మాణ కేంద్రాల ఈ ప్రతినిధివర్గము దర్శిస్తుంది.

ఇద్దరు భారతీయ బాలురు మే మాసాంతమున జర్మన్ రాక

బెర్లిన్, మే 10

కుమారి టి. గురుశ్రీ (న్యూఢిల్లీ), ఫ్రీడిస్ పట్కార్ (బొంబాయి) అను యిద్దరు భారతీయపిల్లల రాయబారులు పశ్చిమజర్మనీని 6వారాలపాటు దర్శించుటకు మే మాసాంతమున రాగలరని తెలియుచున్నది. గత ఫిబ్రవరిలో బెర్లిన్‌కువెందిన యిద్దరుపిల్లల రాయబారులు భారతదేశాన్ని దర్శించారు. ప్రస్తుతం భారతదేశంనుండి రానున్న పిల్లలిద్దరు 18 సంవత్సరాల వయస్సు కలిగియున్నారట.

న్యూఢిల్లీలోనున్న "మేర్ యువర్ టాయిస్" సంస్థ యీవ్యయమును నిర్వహిస్తున్నది. భారతీయపిల్లలు జర్మన్ కుటుంబాల అతిథులుగా నుండుటే గాక పెక్కుమంది నాయకులను దర్శిస్తారు.

థాయ్ ప్రతినిధివర్గం

బాంకాక్, మే 10

జెనీవాలో ఈనెల 12నలావోస్ పై ప్రారంభమయ్యే అంతర్జాతీయ సమావేశంలో పాల్గొనడానికి ఏడుగురు సభ్యుల ప్రతినిధివర్గాన్ని పంప థాయి మంత్రివర్గం నిర్ణయించినది. ఈప్రతినిధి వర్గానికి థాయి విదేశాంగమంత్రి అధ్యక్షతవహిస్తాడు.

అఖిలభారత మరాటీ సాహిత్య సమ్మేళన

గ్వాలియర్, మే 10

గ్వాలియర్‌లో అక్టోబర్ 27నుండి 30 వరకు అఖిలభారత మరాటీ సాహిత్య సమ్మేళన వార్షిక సమావేశము జరుగుతుంది.

శ్రీ రామచంద్రన్ నిరశనదీక్ష

న్యూఢిల్లీ, మే 10

రైల్వేల మంత్రి జగజీవన్‌రామ్‌ను ఎస్. ఎ. డాంగే నేడు కె. రామచంద్రన్ సాగిస్తున్న నిరశన దీక్షా సందర్భంలో కలిశారు. శ్రీ రామచంద్రన్ సస్పెండ్ చేయబడిన కేంద్ర ప్రభుత్వోద్యోగులకు న్యాయం చేకూర్చేందుకై నిరశనదీక్షను ప్రారంభించిన విషయం పత్రికా పాఠకులకు విదితమే.

జనపనారమిల్లుల కార్మికుల వేతన నిర్ణాయక సంఘ తాత్కాలిక సిఫార్సులు

హైదరాబాద్, మే 10

ఒకటిన్నర సంవత్సరాల క్రితము ప్రకటింపబడిన జనపనార వేతన నిర్ణాయక సంఘ తాత్కాలిక సిఫార్సుల విషయమయిఆంధ్రప్రదేశ్ టెక్స్‌టైల్ కార్మికుల సమాఖ్య రాయబార వర్గం నేడు కార్మిక కమిషనర్‌ను కలిసింది. వేతన నిర్ణాయక సంఘం తాము సమర్పించిన తాత్కాలికనివేదికను పూర్తి నివేదిక అందువరకు అమలుపరచాలని సూచించింది. నీలిమర్ల, చిట్టివలస మిల్లులు యీ తాత్కాలిక సిఫార్సులను అమలు పరచనివి. కాని గుంటూరు, ఏలూరు మిల్లులు మాత్రము అమలు పరచలేదు. అందువల్ల ఏలూరు మిల్లు కార్మికులు ఐదు గురు మే 5 నుండి నిరాహారదీక్ష ప్రారంభించారు. గుంటూరు మిల్లుకార్మికులు గత రెండు రోజులనుండి సమ్మెచేయుచున్నారట.

మార్చి 15 లోగా అమలు పరుస్తామని కూడ గుంతకల్లు కాటన్ మిల్లులు కాటన్ టెక్స్‌టైల్స్ వేతన నిర్ణాయక సంఘ సిఫార్సులను అమలు పరచుట లేదట. ఇందుకు నిరసనగా కార్మికుల సంఘాధ్యక్షులు శ్రీ కె.ఆర్. వీరన్న నిరాహార దీక్షకై తలపెట్టారు. గుంతకల్లుమిల్లుల విషయములో త్రైపాక్షిక సమావేశంలో అంగీకరించినట్లు సిఫార్సులను గుంతకల్లు మిల్లులు అమలు పరచనట్లుగాతానుచూస్తానని కార్మిక కమిషనర్ హామీ యిచ్చారు.

జనపనారమిల్లులనిర్వాహకవర్గాలు మే 12 న సమావేశము కాగలవు. తమ కోర్కెలు అంగీకరింపబడువరకు నిరసనను ఉపసంహరించే ప్రశ్నే లేదని శ్రీ ఎన్. సత్యనారాయణ రెడ్డి చెప్పారు, రాయబార వర్గం శ్రీయుతులు సత్యనారాయణ రెడ్డి, ఆమొలక్ రాంలతో కూడి యుండింది.

రేపు 2-30 గం॥ నుండి ప్రారంభం!

పాతివ్రత్య మహత్యములను నిరూపించే మహోజ్వల చిత్రము

శ్రీకాంత్ ప్రొడక్షన్స్ వారి

సతీ సులోచన

(ఇంద్ర జిత్)

తా: అంజలీదేవి, ఎన్. టి. రామారావు, రంగారావు, రమణారెడ్డి, రమణాచలం, సంధ్య.

దర్శకత్వం: ఎస్: రజనీకాంత్ బి. ఎ.

సంగీతం: టి. వి. రాజు.

సాగర్ హైద్రాబాద్. అలంకార్ సికింద్రాబాద్. రామా వరంగల్.

(Trupix) —విజయ విడుదల.

గ్రామవార్తలు

షక్కర్ నగర్ మజ్దూర్ సభ చే మేడే (మా.వి)

నిజామాబాద్, మే 10

షక్కర్‌నగర్ మజ్దూర్ సభ ఆధ్వర్యములో మేడే అతివైభవముగా జరిగినది. ఉదయము 8 గంటకు మాజీ కార్యదర్శి శ్రీ ఆర్. పి. కాశీకర్ జండా ఎగురవేశారు. మధ్యాహ్నము పిల్లల ఆటలపోటీలు జరిగినవి. సాయంత్రం బహిరంగసభకు ప్రధాన కార్యదర్శి శ్రీ ఇప్తెకార్ రొద్దీన్ అధ్యక్షత వహించి ఆటల పోటీలలో నెగ్గినవారికి బహుమతులు ఇచ్చారు. శ్రీ ఇప్తెకారొద్దీన్ కనీస వేతనములు తొందరగ అమలు చేయవలయునని ఫ్యాక్టరీ మేనేజింగ్‌కు ఒక హెచ్చరిక చేశారు. సాంస్కృతిక కార్యక్రమంతో మేడే కార్యక్రమము అంత మొందినది.

కరీంగంజ్‌కు తుఫాన్ తాకిడి

కరీంగంజ్, మే 10

కరీంగంజ్‌కు నిన్న తుఫాను తగిలిన తాకిడి వల్ల కొన్ని గుడిసెలు కూలిపోయాయి. రవీంద్ర శతజయంత్యుత్సవాలకై నిర్మించబడినఒక పెద్దపెండాల్ కూలి పోయింది. మూడు గంటల సేపు ఈ తుఫాను భీభత్సం ఉండింది, ఎట్టి ప్రాణనష్టం సంభవించలేదు.

శ్రీధన్వంతరి చికిత్సానిలయ ప్రారంభోత్సవము

జనగామ, మే 10

శ్రీ ధన్వంతరి చికిత్సానిలయము శ్రీ డి నరహరి పంచాయతీ సమితి అధ్యక్షులు జనగామ గారిచే ఈమధ్య ప్రారంభింపబడినది. ఆయుర్వేదము పూర్వముకన్న దినదినాభివృద్ధి చెందుతు యున్నది. ఐనా, వైద్యులు మాత్రము నైతికముగా దిగజారకుండ జాగ్రత్తపడడము మంచిది అని వీరు అన్నారు.

ఈ సందర్భముగా శ్రీ పి. రాఘవయ్యగారిచే శాస్త్రీయ సంగీతము "జ్యోతిర్మయి" నాటక కళాసమితి జనగామవారిచే లలిత సంగీతము గాన కచేరి విజయవంతముగా జరుపబడినవి.

శ్రీమంతెన వెంకట్రాజు జన్మదినోత్సవం

చీరాల, మే 10

శ్రీమంతెనవెంకట్రాజు 53 వజన్మ దినోత్సవమును యీనెల 20వ తేదిన చీరాలలో జరుపుటకు యీ క్రింది వారితో ఒక సంఘము ఏర్పడినది. అధ్యక్షులు:- శ్రీ మద్దుకూరి నారాయణ ఉపాధ్యక్షులు:- శ్రీయుతులు బొబ్బాల సత్యనారాయణ, కొల్లా వెంకటేశ్వర్లు. పాములపాటి అంకిబాబుప్రసాద్ ప్రధాన కార్యదర్శి:- శ్రీ పెండేల బలరామయ్య, సహాయ కార్యదర్శులు:- శ్రీయుతులు జి. కోటయ్య, అల్లూరి రామచంద్రరాజు, చిట్టినేని వెంకటేశ్వర్లు.

విజయవాడలో హనుమాన్ జయంతి

విజయవాడ, మే 10

విజయవాడ మాచవరంలో వేంచేసియున్న శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవాలయంలోనూ, నీలానగరములోని వీరాంజనేయ స్వామి దేవాలయంలోనూ హనుమత్ జయంతి అతి వైభవంగా జరిగింది.

శ్రీ కాకా ప్రభాత్ కంపెనీలో హనుమాన్ జయంతి జరిగింది. శ్రీ బులుసు సత్యనారాయణ మూర్తిగారి పూజ జరిపి తీర్థ ప్రసాదాలు పంచారు

పుర ప్రముఖులకు విందుచేశారు. శ్రీ జీవన్ ప్రభాత్ అతిథులకు స్వాగతము చెప్పారు. (స్వ. వి.)

జాల్నా పట్టణ పరిస్థితి

ఔరంగాబాద్, మే 10

వ్యాపార కేంద్రమైన జాల్నాలో పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నదని ఎట్టి అవాంఛనీయమైన సంఘటనలు జరుగలేదని అధికారికంగా ప్రకటింపబడినది.

కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు జాల్నాలోని వివిధ బస్తీలకు దిగి శాంతిని పరిపోషించవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రాకపోకలు

ప్రణాళికా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి మే 11 వ తేదీరాత్రి బయల్దేరి కర్నూలు వెడతారు. అక్కడనుంచి నంద్యాల, గిద్దలూరుపర్యటించి 14 వ తేదీ ఉదయం రాజధానికి తిరిగి వస్తారు.

హోంశాఖా మంత్రి శ్రీ ఎం. నరసింగరావు మే 18వ తేదీరాత్రి బయలుదేరి వాల్తేరు వెళ్ళుతారు. జూన్ 2వ తేదీ ఉదయం రాజధానికి చేరుకుంటారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ కె.వి.రంగారెడ్డి మే 12 వ తేదీ సాయంత్రము కారులో భువనగిరికి వెళ్ళి తిరిగి అదేరాత్రి హైద్రాబాద్ చేరుకుంటారు.

నగర వార్తలు

దొంగసారాను చేరవేయుచున్న రిక్షావాలా, దొంగసారా వ్యాపారి అరెస్టు

ఒక రిక్షావానికి అధిక కిరాయ ఆశచూపి ధూల్‌పేట వాసి హీరాలాల్ అనువాడురిక్షావానివొప్పించి దొంగ సారా రవాణాచేయుచు పట్టుబడ్డాడు. కిరాయ ఆశతో రిక్షావాడు తన రిక్షాకు పర్దావేసి అందు హీరాలాల్‌ను, ట్యూబులలో నింపిన దొంగ సారాను తీసుకపోవుచుండగా ఆబిడ్స్ సర్కిల్‌లో ఇనస్పెక్టర్ శ్రీ వేణుగోపాల్ అనుమానంచే రిక్షావాని అందే ముందో చూచుటకు యత్నించక్రీలు వున్నారని మొదట రిక్షావాడు చూపుటకు అంగీకరించ లేదట. ఐనా ఇనస్పెక్టర్ నేర్పుతోఆతనిని, రిక్షాలో వున్న హీరాలాల్‌ను అరెస్టు చేసి 10 గ్యాలన్ల దొంగసారాను కూడా వశపరచుకొనుట జరిగింది.

సికింద్రాబాదులో 12 గురు దొంగసారా వ్యాపారులు, 25 గురు రౌడీల అరెస్టు

దొంగసారాను కలిగియుండి దాని వ్యాపారం సాగించుచున్నారని సికింద్రాబాదులో 12 గురు అరెస్టు చేయబడ్డారు. పడుపు వృత్తిని సాగించుచున్న యిద్దరు స్త్రీలు కూడ శ్రీ లియాఖత్ అలీఖాన్ అధ్వర్యమున జరుపబడిన పోలీస్ దాడుల ఫలితంగా పట్టుబడ్డారట.

మోటారు బండ్ల చట్టాన్ని ఉల్లంఘించిన ఒక హోటల్ యజమానిని 4 గురు మోటారు డ్రైవర్లను బుక్ చేయుటేగాక బజార్లలో గుండాగిరికి దిగిన 25గురు రౌడీలను కూడ పోలీస్ అరెస్టు చేసింది.

పోలియో మందు

సికింద్రాబాదు గాంధీ ఆస్పత్రి శిశు విభాగంలో నోటిద్వారా పుచ్చుకునే పోలియోమందు ఆదివారాలలో ఉదయం 9 గంటలనుండి, మిగతా రోజులలో మధ్యాహ్నం 2 గంటలనుండి సాయంత్రం 8 గంటలవరకుయిచ్చుటకు ప్రారంభించారు.

రవీంద్ర శతవార్షిక ఉత్సవములు

స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఆచంట జానకిరామ్ పర్యటన

హైద్రాబాద్, మే 10

రవీంద్ర శతవార్షికోత్సవ స్పెషల్ ఆఫీసర్ శ్రీఆచంటజానకిరామ్ జిల్లాలో కొన్ని ముఖ్యపట్టణాలలో పర్యటించి ఈ రోజున తిరిగి హైద్రాబాద్ వచ్చారు. స్పెషల్ ఆఫీసర్ అధ్వర్యాన రాజమహేంద్రవరము, కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నము, విజయనగరము, శ్రీకాకుళములలో సభలు జరిగినవి. "రవీంద్ర సందేశా"న్ని గురించి శ్రీ జానకిరామ్ ఉపన్యసించారు. ప్రతిభోటా కళాశాల అధ్యాపకులు, లలితకళా సంస్థ సభ్యులు రాగల ఆగస్టు 7, 8, 9 తేదీలలోనూ, తదుపరి విజయదశమినాడు రవీంద్ర ఉత్సవాలు ఉచితరీతిని జరుపడానికి మిక్కిలి ఉత్సాహముతో సంకల్పిస్తున్నారని శ్రీ ఆచంట జానకిరామ్ తెలియపరచారు. తెలుగు దేశములో ప్రతిపాఠశాలలోనూ రవీంద్రజయంతి మిక్కిలి శోభాయమానంగా జరుగగలదని కూడా తెలియవస్తున్నది.

ఆకాశవాణి కార్యక్రమాలు

ఒక ప్రయోక్త అధ్యక్షతన జరిగిన సభలో సలహాదారు విమర్శ

విజయవాడ, మే 10

విజయవాడ ఆకాశవాణి ప్రసంగ కార్యక్రమాల ప్రయోక్త అధ్యక్షత వహించిన ఒక సభలో ఆకాశవాణి కార్యక్రమాల సలహాదారు శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు ఆకాశవాణి ప్రసారంచేసే కార్యక్రమాలను విమర్శిస్తూ ప్రసంగించారు. ఈసభలో ఆకాశవాణి కార్యక్రమాల నిర్వాహకులు కూడా హాజరైనారు.

శ్రీ కాటూరి హైద్రాబాద్ "ఏ" నుంచి ఇటీవల ప్రసారంచేసిన రవీంద్రునిపై ఆంధ్ర కవుల గోష్ఠిని (కావ్య పఠనం) విజయవాడ నిలయంప్రసారం చేయకపోవడం శోచనీయమనీ,విజయవాడ నిలయం ఇలాంటి మంచి కార్యక్రమాలను ఏమీ ప్రసారం చేయడము లేదని చెప్పి తను వ్రాసిన పద్యాలు వినలేకపోయిన కారణముగా ఈసభ నిర్వాహకులను పట్టుకుని ఇప్పుడు ఈ పద్యాలు వినిపించుతున్నానని అన్నారు. సభికులు ఈమాటలువిని నవ్వారు. (స్వ. వి.)

వ్యవసాయ క్షేత్రాలలో పని చేయువారి వేతనాలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రస్తుత కూలీరేట్లు,భూసారము, పారుదల సౌకర్యాలు, ప్రస్తుత జీవిత ప్రమాణము అనునంశాలను దృష్టిలో నుంచుకొని కమిటీ రాష్ట్రాన్ని మూడు మండలాలుగా విభజించింది. మొదట మండలంలో తూర్పు, పశ్చిమ గోదావరులు, కృష్ణ, గుంటూరు జిల్లాలు; కావలి, నెల్లూరు,కొవ్వూరు(నెల్లూరు జిల్లా). నిజామాబాద్ జిల్లా నిజామాబాద్, బోధన్, బాన్స్వాడా తాలూకాలువున్నవి. అయితే ఏజన్సీప్రాంతాలగు పశ్చిమ గోదావరిజిల్లా చింతలపూడి తాలూకా, కృష్ణాజిల్లా తిరువూర్, జగ్గయ్యపేట తాలూకాలు, గుంటూరుజిల్లా వినుకొండ, పల్నాడు, సత్తనపల్లి తాలూకాలు మాత్రము యిందులేవు. రెండవమండలంలోకడప కర్నూల్, అనంతపూర్, చిత్తూర్, విశాఖపట్టణం,శ్రీకాకుళంజిల్లాలున్నవి తుది రెండుజిల్లాల ఏజన్సీప్రాంతాలు మాత్రము లేవు. పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి తాలూకా, కృష్ణాజిల్లా తిరువూర్, జగ్గయ్యపేటతాలూకాలు, గుంటూరుజిల్లా వినుకొండ, పల్నాడు, సత్తనపల్లి తాలూకాలు, మొదటిమండలంలో పేర్కొన్న నెల్లూరుజిల్లా తాలూకాలు కాక మిగతా తాలూకాలుకూడ యిరుదు వున్నవి. మూడవమండలంలో హైదరాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ, ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ ,నిజామాబాద్‌జిల్లా లున్నవి. నిజామాబాద్‌జిల్లా బోధన్, బాన్స్వాడతాలూకాలు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, విశాఖపట్నం ఏజన్సీప్రాంతాలు మాత్రం యిందులేవు. విభజింపబడిన యీమూడు మండలాలలో ఆయాప్రాంతాల పరిస్థితుల కనుగుణంగా వేర్వేరు రేట్లను నిర్ణయించాలని కమిటీ సూచించిందని మంత్రిగారన్నారు.

ప్రభుత్వ భూసంస్కరణల విధానం దృష్ట్యా భూమి యాజమాన్యములో రాగల మార్పువల్ల వ్యవసాయ కార్మికుల కూలీల స్థిరీకరణ విషయము నిశితముగా పరిశీలించాల్సి యుందని మంత్రి అన్నారు ఈ విషయములో వ్యవసాయరంగ ఆర్థిక పరిస్థితులు, ఆహార పదార్థాల ధరలుకూడ గమనించాల్సియుందని ఆయన అన్నారు

వ్యవసాయ క్షేత్రాలలో వార్షికముగా పనిచేయుటకు నియమింపబడే నౌకర్లకు సంవత్సరమునకు మొదటి మండలంలో రు. 500, రెండవ మండలంలో రు. 430, మూడవ మండలములో రు. 300 కనీస వేతనముండాలని కమిటీ అభిప్రాయపడ్డది. ఈ విధముగా చూస్తే మొదటి మండలంలో నెలకు రు. 41.66 లేక రోజుకు రు. 1.60, రెండవ మండలంలో నెలకు రు. 33.33 లేక రోజుకు రు 1.28, మూడవ మండలంలో నెలకు రు. 25 లేక రోజుకు రు. 0.98 ఒక్కొక్కరికి చెల్లించాల్సివస్తుంది పిల్లలకు మొదటి మండలంలో రు.25, రెండవదానిలో రు. 20, మూడవ మండలంలో రు. 150 నియమించాలని కూడ కమిటీ సూచించింది. అంటే పెద్దవారి వేతన రేట్లలో సగమన్న మాట. తమ స్వంత నాగలితో దున్నే కూలీలకు మొదటిమండలంలో రు 4.50 రెండవ మండలంలో రు. 4, మూడవ మండలంలో రు. 3 రోజువారీ చెల్లించాలని, నాగలి లేకుండా కేవలము పనిచేయువారికి వరుసగా రు 2, రు. 1.75 రు. 1.50 యివ్వాలని కమిటీ సూచించిందట. వీటన్నిటిని ప్రభుత్వము ఆమోదించిందని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

వ్యవసాయ క్షేత్రాలలో నాటు వేయుట, విత్తుట మొదలగు పనులు చేయు కూలీలకు మూడు మండలాలలో వరుసగా రు. 1.25, రు. 1, రు 0.87 యివ్వాలని కమిటీ అభిప్రాయపడగా ప్రభుత్వ మామోదించింది. మొదటి మండలంలో పురుషులకు రు. 1.87, స్త్రీలకు రు. 1. రెండవ మండలంలో రు. 1.25, రు 0.87, మూడవ మండలంలో రు. 1.12, రు. 0.75 కలుపు తీయువారికి రోజు కూలి వుండాలని కమిటీ సూచించింది. కోతకోయు కూలీలకుకూడ యివే రేట్లు వున్నాయి. ఇతర వ్యవసాయ పనులకు మూడు మండలాలలో వరసగా రు. 1.87 (పు), రు.1.00 (స్త్రీ); రు.1.25 (పు), రు. 0.85 (స్త్రీ); రు. 1.12 (పు), రు. 0.75 (స్త్రీ) రోజువారి కూలి యుండాలని కూడ సూచించబడింది. వీటన్నిటిని ప్రభుత్వ మామోదించిందని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

అన్ని సందర్భాలలో పురుషులకు సిఫార్సు చేయబడిన రేట్లకన్నా స్త్రీలకు సిఫార్సు చేయబడిన రేట్లలో సు. 0.87 పైసలు తక్కువున్నవని శ్రీ రంగారెడ్డి అన్నారు. స్త్రీ, పురుషుల భేదాన్ని పాటించకుండా అందరికీ సమాన కూలీలివ్వాలని అంతర్జాతీయ కార్మిక సంస్థ సదస్సు అభిప్రాయపడ్డా స్త్రీలు, పురుషులకన్నాతక్కువ పని చేస్తారు కనుక యీ భేదం సమంజసమే నన్నారాయన. రాష్ట్రములో యీ రేట్లను అమలు పరచాల్సి యుందని, ఎవరైనా యీతకన్నా అధిక రేట్లు చెల్లిస్తే యెట్టి అభ్యంతరమూ వుండదని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

హైద్రాబాద్ హిందీప్రచారసభ సప్లిమెంటరీ ఫలితాలు

హైద్రాబాద్, మే 10

హైద్రాబాదు హిందీ ప్రచారసభ వారు గత మార్చిలో నిర్వహించిన వివిధ పరీక్షలో ఉత్తీర్ణులైన వారి సప్లిమెంటరీ జాబితా యిది:

హిందీ ప్రవేశ

తృతీయ : 50 358 512 25 783 802 28 86 1117 2046 2136 2510 2624 87 2710 34 47 51 60 74 2887 3218 19 3353 65 79 3415 41 48 51 3595 3658 3835 4058

హిందీ ప్రథమ

తృతీయ : 778 894 916 32 38 44 61 64 85 87 89 94 1011 12 20 21 23 27 31 47 1325 1500 1618 1822 56 95 97 1996 2009 70 78 2235 3308 26 4093 95 4159 4399 4559 79 88 4630 5131 96

హిందీ మధ్యమ

తృతీయ : 9 39 47 53 66 90 100 1 19 20 23 25 32 49 59 60 77 206 51 69 73 81 301 91 99 400 23 25 64 66 67 70 72 513 56 59 74 611 29 30 39 40 43 47 60 76 81 85 99 704 26 31 46 48 50 59 67 72 89 93 94 96 818 27 47 82 91 902 3 5 7 48 52 74 78 95 1001 18 52 71 1115 36 40 56 63 1228 45 65 1310 40 51 60 65 69 89 1408 17 31 36 46 62 75 81 1510 11 17 49 74 1618 35 61 71 72 1700 2 5 8 51 56 96 1809 18 55 1915 52 64 73 84 86 87 90 2021 27 28 50 58 66 81 85 91 2100 3 10 18 27 28 69 94 2242 43 45 46 49 60 71 77 84 2317 35 43 52 62 66 71 84 87 95 98 2404 16 23 46 61 62 78 82 84 86 89 2504 5 6 13 15 19 42 43 44 66 94 2602 12 33 42 58 64 81 83 2702 41 54 70 71 80 2815 57 71 84 91 2907 29 31 39 46 50 57 58 59 66 90 3006 22 31 47 55 75 80 3118 29 32 38 52 65 85 95 3236 47 59 73 89 3319 32 65 75 90 3413 51 59 67 96 3504 40 58 63 3612 15 28 65 70 71 75 76 95 4011 31 36 42 44 60.

హిందీ ఉత్తమ

తృతీయ: 4 23 50 51 55 57 104 9 38 39 40 42 47 48 52 58 59 71 74 78 98 203 8 36 48 52 74 81 35 91 307 19 22 35 40 69 418 24 33 52 72 75 78 526 48 65 74 79 80 95 609 18 21 49 80 81 82 722 27 40 45 59 75 77 808 19 24 40 49 71 74 76 87 89 92 903 15 32 42 55 66 89 99 1001 32 40 80 1110 15 29 64 87 1201 2 8 22 25 30 35 38 49 55 77 78 98 1300 10 13 48 51 72 73 78 89 1402 5 9 11 13 22 56 57 70 85 91 97 99 1516 18 20 79 1635 65 84 91 96 1700 4 27 53 1805 8 30 31 34 36 43 55 67 86 90 95 1927 29 54 55 68 93 96 2000 9 11 51 84 2112 30 38 44 72 80 84 87 90 91 2201 14 15 37 48 65 23 23 37 52 57 82 93 99 2419 26 72 2502 7 8 10 12 20 21 35 44 58 82 2608 15 20 26 38 40 52 63 65 68 69 70 72 97 95 2703 14 20 27 38 65 68 70 87 96 2819 20 28 2976 92 3000 2 8 26 83 68 69 83 84 87 88 3105 8 10 11 13 17 24 35 37 43 45 69 76 90 3201 8 21 57 70 78 3312 15 17 54 89 3401 19 22 55 79 93 99 3525 27 29 32 37 48 53 64 84 89 91 3607 12 26 28 31 36 38 50 56 80 3704 7 24 41 60 61 68 86 3804 5 6 24 28 49 54 55 59 72 93 3900 12 26 32 46 84 94 4030 68 90 4110 29 32 35 45 51 55 58 80 86 87 95 4215 40 57 58 83 4327 68 76 93 4445 50 4503 11 66 95 4621.

హిందీ విశారద

తృతీయ : 84 90 162 83 94 95 97 251 324 64 407 27 43 505 37 39 71 85 604 16 35 36 45 52 75 724 36 37 63 72 73 99 808 61 63 70 913 31 32 41 47 48 70 1014 39 42 1108 63 65 87 1202 11 60 77 94 1429 33 53 84 1502 12 38 1609 27 90 1704 37 81 1802 12 19 48 76 1983 84 2008 2174 2223 31 45 90 2307 20 23 29 41 49 53 78 2402 31 38 67 68 70 72 2504 48 57 2638 51 2728 45 56 80.

మంత్రి శ్రీ పి. రంగారెడ్డి సమాచారశాఖ కార్యాలయసందర్శన

హైద్రాబాద్, మే 10

ఆంధ్రప్రదేశ్ సమాచార మంత్రి శ్రీ పి.రంగారెడ్డి యీవేళ సమాచార పౌరసంబంధాలశాఖ కార్యాలయాన్ని దర్శించి డైరెక్టర్ శ్రీ వరేంద్ర బూధర్‌తో 2 గంటలసేపు చర్చలు జరిపారు. వచ్చే యేడాదికి సమాచారశాఖ కార్యక్రమ పథకాన్ని గురించి వారు చర్చించారు. ప్రస్తుతం సమాచారశాఖ సమస్యల్ని గురించి శాసనసభలోపాన్ని గురించి కూడా మంత్రి తెలుసుకున్నారు.

సమాచారశాఖ పునర్వ్యవస్థీకరణకై జరిగిన నిర్ణయాలు ప్రస్తుతం అమలుజరుపబడుతున్న విషయం పాఠకులు ఎరిగినదే.

మంత్రి శ్రీ పి. రంగారెడ్డి సమాచారశాఖ వివిధ విభాగాలు, అధికారులనుకూడా కలిసి చర్చించారు

సమితి జడ్జీలచే లుముంబా హత్య విచారణ

న్యూయార్క్, మే 10

కాంగో తొలి ప్రధాని పాట్రిస్ లుముంబా హత్యను గూర్చి ఐక్యరాజ్యసమితి పక్షాన వచ్చే గురువారంనుండి ముగ్గురు న్యాయమూర్తులు విచారణను ప్రారంభించగలరు.

ఈ ముగ్గురు ఐర్మా టోగోలాండ్ ఇథోపియాకు చెందినవారు. త్వరలోనే మెక్సికోనుండి మరో జడ్జి ఈ హత్యనుగూర్చి విచారణలో పాల్గొంటారు. సమితి గత మాసం తీసుకున్న నిర్ణయాన్ని అనుసరించి ఈ విచారణ జరుపబడుతున్నది.

మే 20 న అల్జీరియా చర్చలు ప్రారంభం

ప్యారిస్, మే 10

అల్జీరియా జాతీయ విముక్తి ఫ్రంట్‌తో చర్చలు ఎవియన్‌లో మే 20 న ప్రారంభమౌతాయని ఫ్రెంచి ప్రభుత్వము నేడు అధికార ప్రకటన కావించింది.

మకారియస్ ఈజిప్టు పర్యటన

నికోసియా, మే 10

సైప్రస్ అధ్యక్షుడు ఆర్చిబిషప్ మకారియస్ జూన్ 4 నుండి 11 వరకు ఈజిప్టులో పర్యటిస్తాడని నేడుఅధికార పూర్వకముగా వెల్లడించబడింది. ఈజిప్టు అధ్యక్షుడు నాసర్ ఆయనను ఆహ్వానించారు.

సోవియట్ బర్తరపులు

మాస్కో, మే 10

సోవియట్ మధ్యాసియా వ్యవసాయ రాష్ట్రమైన కిర్గిజియాప్రభాగపు కమ్యూనిస్టుపార్టీ అధిపతి తమ పదవుల నుండి బర్తరఫ్ చేయబడినట్లు వేరు ప్రకటింపబడింది ప్రధానిగా శాంతీకరణ యేవ్ నియమింపబడ్డాడట.

ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుని ఇండియా పర్యటన

కైరో, మే 10

ఐక్యఅరబ్ రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు మార్షల్ అబ్దుల్ హకీమ్ అమర్ తమ ఇండోనీషియా పర్యటన పూర్తి చేసుకొన్న తర్వాత స్వదేశానికి తిరిగి వెళ్ళుతూ భారతదేశ సందర్శనకు రాగలరని తెలుస్తున్నది.

దివాన్‌దేవిడినందు

14-5-61 ఆదివారం ఉ॥ 10 గం॥

వేలం అమ్మకము

పెద్ద మొత్తంలోగల రంగూన్ టేక్‌వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు వివిధ సైజుల్లో ఐరన్ కమ్ములు, గర్డర్లు, టిన్ షీట్లు, నిర్మాణపు వస్తువులు, ఫర్నిచర్, క్రాకరీ, డ్యూరీలు, సైకిళ్లు, గృహాలంకరణ వస్తువులు.

మే 18 వ తేదీని తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్, ఫోన్: 5111.

నేటి రాత్రి నేటి రాత్రి

పి కె. ఫిలిమ్స్ వారి:

మిఠ్ఠీ మె సోనా

తా॥ ప్రదీప్‌కుమార్, మాలాసిన్హా, నాజీర్ హుసేన్, మనోరమ.

లిబర్టీ బషీర్ బాగ్. మనోహర్ సికింద్రాబాద్. ప్రకాష్ మంగల్ హాట్.

నేడు 2 ఆటలు: 6-15, 9-30 గం॥

—శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్.

Edited Printed and published by N. Narotham Reddy M-A- for the Golkonda Publications Ltd at the Golkonda printing press Hyderabad A-p-